# మన జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 సంచిక : 195 పేజీలు : 8 వెల : రూ.2/- సోమవారం 10 ఆగస్టు 2026

Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool




# గిరిజన అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం

విజయవాడలో కార్యక్రమం... హాజరైన సీఎం చంద్రబాబు

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సీఎం పిలుపు

జీవో నెంబర్ 3ను చట్టపరంగా కాపాడతామని ఆదివాసులకు భరోసా

అరకు కాఫీ తరహాలో స్థానిక గిరిజన ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్

**అమరావతి మన జనప్రగతి ఆగస్టు 09:** అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. దేశభక్తి అంటే కేవలం సరిహద్దుల్లో పోరాడటం మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వృత్తిలో విజయం సాధించి, సమాజానికి సేవ చేయడమే నిజమైన దేశభక్తి అని ఉద్బోధించారు. ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడ అంబేద్కర్ కళావేదికలో జరిగిన సభకు చంద్రబాబు ముఖ్య

మిగతా 2లో.



స్వాతంత్ర్య పోరాటానికి 'క్విట్ ఇండియా'


# కొత్త శక్తినిచ్చింది

క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిందన్న ప్రధాని

ఉద్యమకారుల ధైర్యసాహసాలు, త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య

'డూ ఆర్ డై' సంకల్పాన్ని దేశప్రజల్లో నింపిందని గుర్తు చేసుకున్న అమిత్ షా

ఉద్యమకారులకు నివాళులర్పించిన ప్రధాని, కేంద్ర హోంమంత్రి, యూపీ సీఎం



**ఢిల్లీ మన జనప్రగతి ఆగస్టు 09:** చారిత్రాత్మక క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య సంగ్రామానికి కొత్త శక్తిని అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఉద్యమ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ప్రధాని పేర్కొన్నారు.ఆగస్టు విప్లవంలో పాల్గొన్న నేతలను, సమరయోధులను స్మరించుకుంటూ ప్రధాని మోదీ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "మహాత్మా గాంధీ నాయకత్వ స్ఫూర్తితో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమం

మిగతా 2లో.

# మమతా బెనర్జీ కారుపై రాళ్ల దాడి

మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లగా ఘటన

పోలీసుల సమక్షంలోనే దాడి జరిగిందని మమత ఆరోపణ

దాడిని ఖండించిన బీజేపీ, తమకు సంబంధం లేదని వెల్లడి

మరణాన్ని రాజకీయం చేస్తున్నారంటూ మమతపై సువేందు అధికారి విమర్శ



**కోల్‌కతా మన జనప్రగతి ఆగస్టు 09:** పశ్చిమ బెంగాల్‌లో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రయాణిస్తున్న కారుపై నిరసనకారులు దాడికి పాల్పడ్డారు. కోల్‌కతా సమీపంలోని ఉత్తర 24 పరగణాల జిల్లా హాలిసహర్‌లో ఈ ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఆమె కాన్వాయ్‌పై కొందరు రాళ్లు, ఇటుకలు, వాటర్ బాటిళ్లు విసిరారు.

మిగతా 2లో.

పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి

# కేసీఆర్ పరామర్శ..



రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందజేత

నల్లబెల్లిలో దివంగత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ

హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్

రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం చెక్కులు అందజేత

సుదర్శన్‌రెడ్డితో అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగం

పార్టీ అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా

**నర్సంపేట మన జనప్రగతి ఆగస్టు 09:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ జిల్లా నల్లబెల్లిలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ ప్రకటించిన రూ. 2.25 కోట్ల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను కేసీఆర్ స్వయంగా

మిగతా 2లో.

రాజమండ్రి ఘటనలో గాయపడిన

# ప్రియాంక మృతి

సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన వైనం

మరణాన్ని ధ్రువీకరించిన వైద్యులు

ప్రమాదానికి కారణమైన ఇద్దరు నిందితులు ఇప్పటికే అరెస్ట్



**హైదరాబాద్ మన జనప్రగతి ఆగస్టు 09:** రాజమండ్రిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మెడికో ప్రియాంక మృత్యువుతో పోరాడి ఓడిపోయింది. గత ఐదు రోజులుగా సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె శుక్రవారం తుదిశ్వాస విడిచింది. ఓ వైద్యురాలిగా ఎంతో భవిష్యత్తు ఉన్న ప్రియాంక అర్ధాంతరంగా తనువు చాలించడంతో ఆమె కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.


మిగతా 2లో.

# క్షేత్రస్థాయిలో పర్యటించాలి

మంత్రులకు లోకేశ్ కీలక ఆదేశాలు

14 రోజుల్లో 40 లక్షల కుటుంబాలను కలిసిన టీడీపీ శ్రేణులు

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజలకు వివరణ




2లో.

# బస్సులారీ ఢీ..

## 35 మందికి గాయాలు!

పామిడి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలు.. 15 మంది పరిస్థితి విషమం

బ్రిడ్జిపై నుంచి కిందకు పడిన వాహనాలు



2లో.

# నేటితో సర్ ఆఖరు

హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు గల్లంతు?.. ఓటర్ల జాబితా సర్వేతో భారీ మార్పులు!

సుమారు 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగింపు అంచనా

సొంతూరిలో ఓటు హక్కుకే వలసదారుల మొగ్గు

సనత్‌నగర్‌లో అత్యధికంగా 45శాతం ఓట్ల రద్దుకు అవకాశం

ఆగస్టు 17న విడుదల కానున్న ముసాయిదా ఓటర్ల జాబితా




2లో.

మన జనప్రగతి

10- 08 - 2026

# గిరిజన అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**మొదటిపేజీ తరువాయి**

అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... గిరిజన సమాజానికి సమగ్ర అభివృద్ధి, సంక్షేమంపై పలు కీలక హామీలు ఇస్తూ, వారి హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు.

సాధారణ ఆదివాసీ కుటుంబంలో పుట్టి, అనేక కష్టాలను అధిగమించి, దేశ ప్రథమ పౌరురాలిగా అత్యున్నత శిఖరాలను అధిరోహించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని చంద్రబాబు అన్నారు. ఆమె స్ఫూర్తితో గిరిజన యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. జాతీయ జెండాతో పాటు మీ అజెండా కూడా ఉండాలని పిలుపునిచ్చారు.

"సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు. ద్రౌపది ముర్ము, అబ్దుల్ కలాం, బీఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్, నరేంద్ర మోదీ వంటి మహనీయులంతా సాధారణ కుటుంబాల నుంచి వచ్చినవారే. 'నేను ఏంటి? ఎలా ఎదగాలి? ఈ సమాజానికి, దేశానికి నేనేం ఇవ్వాలి?' అనే లక్ష్యంతో పనిచేయాలి. మీ విజయం దేశ విజయమవుతుంది.." అని ఆయన పేర్కొన్నారు. ఈ స్ఫూర్తిని వ్యాపింపజేసేందుకు ఆగస్టు 9 నుంచి 15 వరకు 'అనే నేను' పేరుతో ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.



### గిరిజన ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్.. అరకు కాఫీ ఒక సక్సెస్ స్టోరీ

గిరిజన ప్రాంతాల్లోని ఆర్థిక స్వావలంబనపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. తాను 25 ఏళ్ల క్రితం ఒక చిరు ప్రయత్నంగా ప్రారంభించిన అరకు కాఫీ, నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచడాన్ని ఆయన గుర్తుచేశారు. "అరకు కాఫీకి నేనే పేరు పెట్టాను. దానిని మార్కెటింగ్ చేసి, ప్రధాని నరేంద్ర మోడీ నుంచి ఆస్ట్రేలియా ప్రధాని వరకు బహుకరించి, గ్లోబల్ బ్రాండ్‌గా నిలబెట్టాను. ఇవాళ పారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాళ్లు ఉన్నాయి" అని గర్వంగా ప్రకటించారు.

ఇదే స్ఫూర్తితో సీతంపేట పసుపు, రంపచోడవరం రబ్బర్, పార్వతీపురం పైనాపిల్, తేనె, తాటిబెల్లం వంటి స్థానిక ఉత్పత్తులకు విలువ జోడించి, బ్రాండింగ్ చేసి, మార్కెటింగ్ చేసే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లోని రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సంస్థలతో 19 అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు వెల్లడించారు.

**మౌలిక వసతులు, విద్య, వైద్యానికి పెద్దపీట**

గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి నాలుగు కీలక రంగాలపై దృష్టి పెడుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, ఆదాయ మార్గాల పెంపునకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

మౌలిక వసతులు: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 2,336 గిరిజన ఆవాసాలకు మిషన్ మోడ్‌లో రోడ్ కనెక్టివిటీ కల్పిస్తామన్నారు. 'జల్ జీవన్ మిషన్' కింద 2027 డిసెంబర్ నాటికి ప్రతి గిరిజన ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. మారుమూల గ్రామాలకు సైతం టెలికాం కనెక్టివిటీ అందించి, డోలీ మోతలు లేని సమాజాన్ని నిర్మిస్తామన్నారు.

విద్య: 'తల్లికి వందనం' కింద 4.92 లక్షల మంది గిరిజన విద్యార్థులకు రూ.650 కోట్లు అందించామని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. విశాఖలోని మేకవారిపాలెంలో 600 మంది విద్యార్థులతో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేసి, ఐఐటీ వంటి జాతీయ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఏటా కనీసం 100 మంది గిరిజన విద్యార్థులు జాతీయ స్థాయి సంస్థల్లో సీట్లు సాధించడమే లక్ష్యమన్నారు.

వైద్యం: పాడేరులో మెడికల్ కాలేజీతో పాటు పార్వతీపురం, రంపచోడవరం, శ్రీశైలం వంటి ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మిస్తామన్నారు. 'సంజీవిని' ప్రాజెక్ట్ ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను డిజిటలైజ్ చేస్తామని, సికిల్ సెల్ అనీమియా బాధితులకు రూ.10,000 పింఛను అందిస్తూ, వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామని ప్రకటించారు.

**జీవో నెంబర్ 3 పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం**

గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలు స్థానికులకే దక్కాలనే ఆశయంతో ఎన్టీఆర్ హయాంలో పురుడుపోసుకుని, తాను 2000 సంవత్సరంలో తీసుకొచ్చిన జీవో నెంబర్ 3ను కాపాడతామని చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారు. సుప్రీంకోర్టులో ఈ జీవోను కొట్టివేయడానికి గత ప్రభుత్వ వైఫల్యమే కారణమని విమర్శించారు. "ఈ జీవోను చట్టపరంగా, రాజ్యాంగబద్ధంగా నిలబడేలా పటిష్టమైన కార్యాచరణ రూపొందిస్తాం. ఆదివాసుల హక్కుల పరిరక్షణకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆవేశంతో కాకుండా ఆలోచనతో, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని దీనిపై ముందుకు వెళతాం" అని భరోసా ఇచ్చారు.

గిరిజన ప్రాంతాలను కేవలం వెనుకబడిన ప్రాంతాలుగా కాకుండా, అపార అవకాశాలున్న ప్రాంతాలుగా చూస్తున్నామని, అక్కడి పచ్చదనం, స్వచ్ఛమైన వాతావరణాన్ని ఉపయోగించుకుని టూరిజం హబ్‌లుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రతి గిరిజన ఇల్లు 'అతిథి గృహం'గా మారాలని, తద్వారా ప్రపంచానికి ఆతిథ్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి 'వికసిత్ భారత్', 'స్వర్ణాంధ్రప్రదేశ్' లక్ష్యాలను సాధించడంలో ఆదివాసీలు కీలక పాత్ర పోషించాలని, వారి సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# రాజమండ్రి ఘటనలో గాయపడిన ప్రియాంక మృతి

**మొదటిపేజీ తరువాయి**

వివరాల్లోకి వెళితే, ఆగస్టు 3వ తేదీన తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలోని ప్రసాదిత్యమాల్ ప్రాంతంలో ప్రియాంక తన స్కూటర్‌పై వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపిన సురవరపు దశ్వంత్, ఆండ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్స్ అనే ఇద్దరు యువకులు ఆమె స్కూటర్‌ను ఉద్దేశపూర్వకంగా మూడుసార్లు ఢీకొట్టారు. ఈ ఘటనలో ప్రియాంక తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను రాజమండ్రిలోని స్థానిక ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని కిమ్స్‌కు తరలించారు.

అక్కడ ఆమెను కాపాడేందుకు వైద్యులు తీవ్రంగా శ్రమించారు. అయినప్పటికీ ఆమె కోలుకోలేకపోయింది. శుక్రవారం మధ్యాహ్నం 3:25 గంటలకు ప్రియాంక తుదిశ్వాస విడిచినట్టు కిమ్స్ వైద్యులు ప్రకటించారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితులు దశ్వంత్, ఆండ్రూలను ఇప్పటికే అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు.

కాగా, తన కుమార్తె మృతికి కారణమైన వారిపై సాధారణ ప్రమాద కేసు కాకుండా, హత్య కేసు నమోదు చేయాలని ప్రియాంక తండ్రి డిమాండ్ చేశారు. ఇది కేవలం ప్రమాదం కాదని, ఉద్దేశపూర్వకంగా చేసిన హత్యేనని ఆయన ఆరోపిస్తున్నారు. పోలీసులు కూడా సీసీటీవీ ఫుటేజి పరిశీలించిన అనంతరం, కావాలనే ఢీకొట్టినట్టు గుర్తించారు. హత్యాయత్నం సెక్షన్లతో కేసును మరింత పకడ్బందీగా మార్చారు. ప్రియాంక స్వస్థలం తెలంగాణలోని గద్వాల జిల్లా అయిజ మండలం ఎక్లాస్ పూర్. ఆమె ఎంబీబీఎస్ అనంతరం రాజమండ్రిలో పీజీ చేస్తోంది. ఇప్పుడు ఆమె మృతితో స్వగ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

### మెడికో ప్రియాంక కుటుంబానికి రూ.20 లక్షల సాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు

రాజమండ్రిలో కారు ఢీకొట్టిన ఘటనలో మృతి చెందిన వైద్య విద్యార్థిని ప్రియాంక కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రూ. 20 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆమె మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని, ఈ ఘటన అత్యంత విషాదకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రియాంక కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి తక్షణమే రూ. 20 లక్షల సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై తాను ఇప్పటికే జిల్లా అధికారులతో సమీక్షించానని గుర్తుచేశారు. ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ కేసులో నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసి జైలుకు పంపినట్టు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, నిర్లక్ష్యంగా వ్యవహరించి ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్న వారికి కఠిన శిక్ష పడేలా బలమైన సెక్షన్లు నమోదు చేయాలని సూచించారు.

# పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ..

**మొదటిపేజీ తరువాయి**



సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. నల్లబెల్లిలోని నివాసానికి చేరుకున్న కేసీఆర్, తొలుత సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సుదర్శన్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. సుదర్శన్‌రెడ్డి అత్యంత సాదాసీదా జీవితం గడిపారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మంచి నేత అని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రకటించిన ఆర్థిక సాయంలో భాగంగా సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లల పేరున చెరో రూ.1 కోటి, ఆయన తల్లి అమృతమ్మ సంరక్షణ కోసం రూ.25 లక్షల చెక్కులను కేసీఆర్ అందించారు. పిల్లల చదువులు, భవిష్యత్తుతో పాటు కుటుంబ సంక్షేమ బాధ్యతలను పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

కేసీఆర్ రాక సందర్భంగా నల్లబెల్లికి బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసం వద్ద జనం కిక్కిరిసిపోవడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి, పరిస్థితిని అదుపులోకి తెచ్చి కేసీఆర్ కాన్వాయ్‌కు దారి కల్పించారు. కేసీఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# మమతా బెనర్జీ కారుపై రాళ్ల దాడి

**మొదటిపేజీ తరువాయి**

పోలీసు కస్టడీలో మరణించినట్లు భావిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కార్యకర్త బిర్జూ కియోట్ కుటుంబాన్ని పరామర్శించేందుకు మమతా బెనర్జీ వెళుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. దోపిడీ ఆరోపణలపై అరెస్టయిన బిర్జూ, పోలీసుల కస్టడీలో మరణించాడు. ఈ నేపథ్యంలో, మమత పర్యటనను వ్యతిరేకిస్తూ స్థానికులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. ఆమె కారును చుట్టుముట్టి, దానిపై బురద పూశారు. "చోర్ భగావో" (దొంగను తరిమేయండి) అంటూ నినాదాలు చేశారు.

ఈ దాడిపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. పోలీసుల సమక్షంలోనే గుర్తుతెలియని వ్యక్తులు తన వాహనంపై రాళ్లతో దాడి చేశారని ఆమె ఆరోపించారు. "కారు అద్దాలు మూసి ఉండటంతో ప్రాణాలతో బయటపడ్డాను. లేదంటే ఆ రాళ్లు తలకు తగిలి నా తల పగిలిపోయేది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, వారు కేవలం అధికార బీజేపీకి మాత్రమే రక్షణ కల్పిస్తున్నారని మండిపడ్డారు. ఆమెతో పాటు ఉన్న లోక్‌సభ ఎంపీ కల్యాణ్ బెనర్జీ, రాజ్యసభ ఎంపీ డోలా సేన్ కూడా అధికారుల వైఫల్యాన్ని విమర్శించారు. ఈ ఘటనను రాష్ట్ర బీజేపీ చీఫ్ సమీక్ భట్టాచార్య ఖండించారు. ఈ దాడితో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను డిమాండ్ చేశారు. అయితే, సీఎం సువేందు అధికారి దీన్ని మమత సృష్టించిన డ్రామాగా అభివర్ణించారు. కస్టడీ మరణాన్ని రాజకీయం చేసేందుకే మమత బలవంతంగా ఆ ప్రాంతానికి వెళ్లారని ఆరోపించారు. మృతుడి కుటుంబ సభ్యులు అధికారుల తీరుపై సంతృప్తి చెందారని, మరణానికి కచ్చితమైన కారణం తెలియాలని మాత్రమే వారు కోరుకుంటున్నారని తెలిపారు. తన పర్యటనతో మమత ప్రజా జీవితానికి ఆటంకం కలిగించారని విమర్శించారు.

ఇటీవలే మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై కూడా ఆయన నియోజకవర్గంలో దాడి జరిగిన నేపథ్యంలో, తాజా ఘటనతో రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి

# నేటితో సర్ ఆఖరు

**హైదరాబాద్ మన జనప్రగతి ఆగస్టు 09:**

రాజధాని హైదరాబాద్ నగరంలో ఓటర్ల సంఖ్యలో భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (రా×=) కారణంగా గ్రేటర్ పరిధిలో ఏకంగా 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రేపటితో ఈ సర్వే కార్యక్రమం ముగియనుండగా, నిన్నటి వరకు ఉన్న సమాచారం ప్రకారం రాజధానిలోని మూడు జిల్లాల పరిధిలో ఉన్న 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 1.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో దాదాపు మూడో వంతు ఓట్లు రద్దయ్యే సూచనలు కనిపిస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ప్రభుత్వ సెలవులు ఉన్నప్పటికీ ఆది, సోమవారాల్లో బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓ) నుంచి ఉన్నతాధికారుల వరకు విధుల్లోనే ఉంటారని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించని ఓటర్లు ఎవరైనా ఉంటే వెంటనే అందజేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసి, ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించేందుకు అధికారులు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

**సనత్‌నగర్‌లో సగానికి పైగా ఓట్లు రద్దు!**

ఓట్ల తొలగింపు ప్రభావం దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఇది అత్యధికంగా ఉంది. ముఖ్యంగా సనత్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 2,54,030 ఓట్లు ఉండగా, వాటిలో ఏకంగా 1.16 లక్షల ఓట్లు (45.68%) రద్దయ్యే అవకాశం ఉందని అంచనా. అదేవిధంగా జూబ్లీహిల్స్‌లో 44.21%, ఎల్బీనగర్‌లో 42.19%, ఉప్పల్‌లో 40.05%, మహేశ్వరంలో 40.03% ఓట్లు జాబితా నుంచి తొలగిపోవచ్చని అధికారులు చెబుతున్నారు. అత్యల్పంగా ఇబ్రహీంపట్నంలో 21.43% ఓట్లు రద్దయ్యే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో ఈ సంఖ్యల్లో స్వల్ప మార్పులు మాత్రమే ఉండొచ్చని భావిస్తున్నారు.

**ఓట్ల తొలగింపునకు కారణాలేంటి?**

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి, ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ వేలాది మంది హైదరాబాద్‌కు వలస వస్తుంటారు. ఇక్కడే స్థిరపడి ఓటరుగా నమోదు చేసుకుంటారు. అయితే, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఓటరు సర్వే జరుగుతున్న నేపథ్యంలో.. సొంత ఊరితో పాటు హైదరాబాద్‌లోనూ ఓటు హక్కు ఉన్నవారు తమ ఓటును సొంతూరిలోనే కొనసాగించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో నగరంలో ఎన్యుమరేషన్ ఫారాలను చాలామంది అధికారులకు తిరిగి ఇవ్వలేదని తెలుస్తోంది. ఇదే ఓట్ల సంఖ్య భారీగా తగ్గడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

మరోవైపు కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమకు ఇప్పటికీ ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదని లక్షలాది మంది ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారంతా ఆన్‌లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సోమవారం గడువు ముగిసిన తర్వాత తుది లెక్కలు తేలనుండగా, ఆగస్టు 17న వెలువడనున్న ముసాయిదా జాబితాపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**మంత్రులకు లోకేశ్ కీలక ఆదేశాలు**

**అమరావతి మన జనప్రగతి ఆగస్టు 09:**


తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం 2 ఏళ్ల నమ్మకం' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతిని, సంక్షేమ ఫలాలను ప్రజలకు నేరుగా వివరించే ఈ కార్యక్రమం ఆదివారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. గడిచిన 14 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు 40.74 లక్షలకు పైగా కుటుంబాలను నేరుగా కలుసుకుని రికార్డు సృష్టించాయి. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనతో ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3.53 లక్షల ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 'సూపర్ సిక్స్' హామీల అమలు తీరును, ఇతర సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అందుతున్న ప్రయోజనాలను ప్రతి కుటుంబానికి వివరిస్తున్నారు. ఈ కార్యక్రమ పురోగతిపై టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ప్రత్యేక దృష్టి సారించారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు ఆయన పార్టీ శ్రేణులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో తప్పనిసరిగా పర్యటించాలని, ప్రజలతో మమేకమై ప్రభుత్వ విజయాలను వివరించాలని స్పష్టం చేశారు. క్లస్టర్, మండల స్థాయి నాయకులను ఫోకస్ బూత్‌లకు అనుసంధానించి, సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేల నుంచి గ్రామ స్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో సమష్టిగా పాల్గొంటున్నారని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత పటిష్ఠం చేయాలని టీడీపీ భావిస్తోంది.

# బస్సులారీ ఢీ.. 35 మందికి గాయాలు!

**పామిడి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం**

**ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలు.. 15 మంది పరిస్థితి విషమం**

**బ్రిడ్జిపై నుంచి కిందకు పడిన వాహనాలు**



**పామిడి, మన జనప్రగతి ఆగస్టు 09:**

పామిడి మండలంలోని పొగరూరు గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఆదివారం వేకువజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రైవేట్ బస్సు, ఐచర్ లారీ ఢీకొనడంతో అదుపుతప్పి బ్రిడ్జిపై నుంచి కిందకు పడిపోయాయి. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 35 మంది ప్రయాణికులు గాయపడగా.. వారిలో 15 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

హైదరాబాద్ నుంచి బెంగళూరుకు సుమారు 35 మంది ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేట్ బస్సు ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో పొగరూరు సమీపంలోని 44వ జాతీయ రహదారిపైకి చేరుకుంది. అదే సమయంలో వచ్చిన ఐచర్ లారీని బస్సు ఢీకొట్టింది. దీంతో రెండు వాహనాలు అదుపుతప్పి బ్రిడ్జిపై నుంచి కిందకు పడిపోయాయి. ప్రమాదం జరిగిన వెంటనే బస్సులోని ప్రయాణికులు భయాందోళనకు గురై కేకలు వేయడంతో పరిసర ప్రాంతాల్లో కలకలం రేగింది. **క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు** సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహకారంతో బస్సులో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసి పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మొత్తం 35 మంది ప్రయాణికులకు చికిత్స అందించగా.. 15 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. **క్యాబిన్‌లో చిక్కుకున్న డ్రైవర్లు** ప్రమాద తీవ్రతకు రెండు వాహనాల క్యాబిన్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇద్దరు డ్రైవర్లు క్యాబిన్లలో ఇరుక్కుపోవడంతో పోలీసులు, సహాయక సిబ్బంది గ్యాస్ కట్టర్ల సాయంతో వాహన భాగాలను తొలగించి వారిని బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు డ్రైవర్లను కూడా మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రికి తరలించారు. **నిద్రమత్తే కారణమా?** అతివేగంగా ప్రయాణించడం, డ్రైవర్లు నిద్రమత్తులోకి వెళ్లడం వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా తెలుస్తోంది. అయితే ప్రమాదానికి అసలు కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# స్వాతంత్ర్య పోరాటానికి 'క్విట్ ఇండియా'కొత్త శక్తినిచ్చింది

**మొదటిపేజీ తరువాయి**

మన స్వాతంత్ర్య పోరాటానికి నూతన ఉత్తేజాన్ని ఇచ్చింది. వలస పాలన నుంచి విముక్తి పొందాలన్న మన ప్రజల అచంచల సంకల్పాన్ని ఇది ప్రతిబింబించింది. ఈ ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ స్మరించుకుంటున్నాను. వారి ధైర్యం ప్రతి భారతీయుడికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే" అని మోదీ తన సందేశంలో తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా క్విట్ ఇండియా ఉద్యమకారులకు నివాళులర్పించారు. ఈ ఉద్యమం దేశప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చిందని, 'డూ ఆర్ డై' (చేయండి లేదా చావండి) అనే సంకల్పాన్ని, అద్వితీయమైన ధైర్యాన్ని వారిలో నింపిందని ఆయన గుర్తు చేసుకున్నారు. జాతి ప్రయోజనాలకు ప్రథమ స్థానం ఇస్తూ, స్వదేశీని ప్రోత్సహిస్తూ ఆత్మనిర్భర్, వికసిత భారత్ లక్ష్యాల కోసం పనిచేయడానికి ఈ రోజు స్ఫూర్తినివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సైతం ఉద్యమకారుల ధైర్యాన్ని, త్యాగాలను స్మరించుకున్నారు. 'డూ ఆర్ డై' నినాదంతో సమరయోధులు జాతీయ చైతన్యాన్ని రగిలించి స్వాతంత్ర్య పోరాటానికి ఒక నిర్ణయాత్మక దిశను చూపారని ఆయన పేర్కొన్నారు. 1942 ఆగస్టు 8న బొంబాయిలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 'క్విట్ ఇండియా' తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత ఈ ఉద్యమం ప్రారంభమైంది. అప్పుడు మహాత్మా గాంధీ 'డూ ఆర్ డై' అనే చారిత్రాత్మక పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన అంతం కావాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం కఠినంగా అణిచివేసినప్పటికీ, దేశవ్యాప్తంగా నిరసనలు, సమ్మెలు వెల్లువెత్తాయి. భారత స్వాతంత్ర్య పోరాట తుది దశలో ఇది ఒక మహోద్యమంగా నిలిచింది.

మనజనప్రగతి
10- 08 - 2026

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**● మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి**



**పులివెందుల టౌన్,మన జనప్రగతి ఆగస్టు 09:-** మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన, సంతోషకరమైన సమాజ నిర్మాణానికి మాదకద్రవ్యాల నిర్మూలన ఎంతో అవసరమని ఆయన అన్నారు.ఆదివారం పులివెందులలోని ఓంశాంతి భవన్‌లో నషా ముక్తే అభియాన్, మిషన్ స్పందన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యసన విముక్తి ప్రతిజ్ఞ మహా ఉద్యమ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సీఐ చెన్నారెడ్డి మాట్లాడుతూ, భారతదేశాన్ని మాదకద్రవ్య రహిత దేశంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కోరారు.మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై కుటుంబ సభ్యులు, స్నేహితులకు అవగాహన కల్పించి వారిని వ్యసనాలకు దూరంగా ఉంచాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, సమష్టి కృషితోనే వ్యసన రహిత సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, బ్రహ్మకుమారి ఓంశాంతి భవన్ నిర్వాహకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో బూడిదైన వస్తువులు

**- రూ 2 లక్షలు నష్టం**

**- బాధితురాలికి టిడిపి నేత షబ్బీర్ రూ 5 వేలు ఆర్థిక సహాయం**



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 09:-** స్థానిక ఇమామ్ నగర్ లో విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఇంట్లో ఉన్న వస్తువులన్నీ బూడిదైనట్లు బాధితురాలు వెంకట సుబ్బమ్మ వాపోయింది. స్థానిక ఇమాంనగర్ లో నివాసం ఉంటున్న వెంకటసుబ్బమ్మ ఇంట్లో ఆదివారం తెల్లవారుజామున ఒక సారిగా విద్యుత్ షాక్ సర్క్యూట్ అయి అగ్ని మంటలు ఎగిసి పడడంతో పాటు పెద్ద శబ్దం రావడంతో నిద్రలో ఉన్న వెంకట సుబ్బమ్మ ఇంట్లో నుండి బయటి రావడం జరిగింది. మంటలు చెలరేగడంతో ఇంట్లో ఉన్న ఫ్రీజ్, కూలర్, వాషింగ్ మిషన్, బీరువా లోని చీరలు, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులతో పాటు విలువైన వస్తువులు పూర్తిగా ఖాళీ పోయినట్లు బాధితురాలు తెలిపింది. భర్త కూడ చని పోవడంతో వెంకట సుబ్బమ్మ కూలీ పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపింది. విద్యుత్ షాక్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదం జరగడంతో ఇంట్లో ఉన్న వస్తువులు ఖాళీ పోయినట్లు బాధితురాలు కన్నీటి పర్వతమైంది. వస్తువులతో పాటు ఇతర సామగ్రి కాలి పోవడంతో దాదాపు రూ 2 లక్షలు వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ఘటన స్థలానికి టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ చేరుకొని బాధితురాలు వెంకట సుబ్బమ్మకు రూ 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. విద్యుత్ షాక్ సర్క్యూట్ వలన ఇంట్లో ఉన్న వస్తువులతో పాటు బియ్యం బస్తాలు కూడ బూడిద కావడం బాధకరమని తెలిపారు. టిడిపి పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి, మండల ఇన్ చార్జ్ రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని మహమ్మద్ షబ్బీర్ బాధితురాలికి హామీ ఇచ్చారు. అలాగే తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగధర్ రెడ్డి, మహబూబ్ షరీఫ్ కూడా వెళ్లి బాధితురాలిని పరామర్శించారు.

# హంద్రీనీవాకు మీరు విడుదల... హర్షం వ్యక్తం చేసిన రైతన్నలు



**కర్నూలు బ్యూరో మన జన ప్రగతి ఆగస్టు 09:-** ఎలినో ప్రభావంతో వర్షాలు సక్రమంగా పడక పంటలు వేసిన రైతన్నలు అవస్థలు పడుతున్నారు... వారి ఆశలు ఆవిరి కాకుండా హంద్రీనీవా కాల్వకు నీరు విడుదల చేసి వారిలో ఆరిపోయిన ఆశలకు ఊపిరిని పోశారు అధికారులు. ఆదివారం హంద్రీనీవా జలాలు కాల్వకు వదలడంతో కర్నూలు జిల్లాలోని హంద్రీ కాల్వ ప్రవహించే ప్రాంతాల రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎండిపోతున్న పంటలకు హంద్రీనీవా నీటితోనైనా పంటలు ఎండకుండా చూసుకుంటామని ఆశాభవం వ్యక్తం చేశారు. కాల్వకు నీరు విడుదల కావడం తో చూసేందుకు ప్రజలు భారీగా కాల్వ గట్ల పైకి చేరుకున్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలం డ్యాం నుండి, మల్యాల నుండి కర్నూలు, చిత్తూరు జిల్లా నీవా వరకు ఈ నీరు ప్రవహిస్తుంది. ఎవరు కాల్వలో దిగరాదని, చిన్నారులను అటువైపు పోకుండా చూసుకోవాలని హెచ్చరించారు.

# 15 మంది కంటి రోగులకు ఆపరేషన్లు



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 09:-** రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 15 మంది కంటి రోగులకు ఆపరేషన్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట, రైల్వే కోడూరు,సుండుపల్లె,వీరబల్లి, యర్రావారిపాలెం,కేవీపల్లి, కలకడ, కలికిరి, పీలేరు,గుర్రంకొండ,పెద్దమండెం, ఎన్.పి.కుంట,చక్రాయపేట,కడప తదితర ప్రాంతాల నుండి వచ్చిన 40 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 15 మంది కంటి రోగులకు ఆపరేషన్ లు నిర్వహించారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 30 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, అద్దాలు పంపిణీ చేశారు.అనంతరం కంటి ఆపరేషన్ ల కోసం వచ్చిన కంటి రోగులతో పాటు వారి వెంట ఉన్న సహాయకులకు అన్నమయ్య జిల్లా పరిధిలోని గుర్రంకొండ మండలం నడిమి కండ్రిగ పంచాయతీలోని మొటుకు గ్రామానికి చెందిన దాత ఎన్నారై ఎర్రగొండ గోవర్ధన్ రెడ్డి సతీమణి ఎర్రగొండ సుప్రియ కంటి రోగులకు అన్నదానం చేశారు.లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వై.వి.ఆర్ స్వరూప్ గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష,ఏపీఐఐసి మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,న్యాయవాది గాలివీటి పవనిశ్ రెడ్డి,ఎర్రగొండ సిద్ధారెడ్డి,కంటి వైద్యులు భార్గవి,ఆఫ్తాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# డీఎస్సీపై దమ్ముంటే అసెంబ్లీకి రండి.. చర్చిద్దాం!

**● స్పోర్ట్స్ కోటాలో ఒక్క అవకతవక కూడా జరగలేదు ● గత ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నియామకాలు ● ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం మానుకోండి ● ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సవాల్**




**పులివెందుల,మన జనప్రగతి ఆగస్టు 09:-** డీఎస్సీ నియామకాలపై వైఎస్సార్‌సీపీ చేస్తున్న ఆరోపణలపై శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. డీఎస్సీ నియామకాలపై అసెంబ్లీలో సమగ్రంగా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని, వైఎస్సార్‌సీపీ నేతలు కూడా చర్చకు రావాలని సవాల్ చేశారు. ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, గత ప్రభుత్వం అమలు చేసిన విధానాలు, నిబంధనల ప్రకారమే నియామకాలు జరిగాయని స్పష్టం చేశారు.ఆదివారం ఉదయం పులివెందులలో ని వైఎస్సార్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డీఎస్సీపై తొలి సంతకం చేశారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కారణంగా నియామక ప్రక్రియలో కొంత ఆలస్యం జరిగిందని, అనంతరం అధికార యంత్రాంగం పూర్తి పారదర్శకతతో నియామకాలు చేపట్టిందని పేర్కొన్నారు. **చర్చకు పిలిస్తే.. నిరసనలు ఎందుకు?** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్చకు రావాలని పిలుపునిచ్చినప్పటికీ వైఎస్సార్‌సీపీ నేతలు చర్చకు రాకుండా దీక్షలు, నిరసనలు చేయడం వెనుక ఉద్దేశం ఏమిటని రాంగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. డీఎస్సీ వల్ల నష్టపోయామని చెప్పే ఒక్క అభ్యర్థి కూడా వైఎస్సార్‌సీపీ నిర్వహించిన ర్యాలీలో పాల్గొనలేదని అన్నారు. **17న అసెంబ్లీకి రండి.. అన్నింటిపైనా చర్చిద్దాం** ఈ నెల 17వ తేదీ నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాలకు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హాజరై డీఎస్సీ సహా అన్ని అంశాలపై చర్చించాలని ఆయన కోరారు. అలాగే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 నియామకాలు, సచివాలయ ఉద్యోగాల భర్తీపై వచ్చిన ఆరోపణలపైనా చర్చించేందుకు సిద్ధం మా అని ప్రశ్నించారుకారుణ్య నియామకాలలో దొంగ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు ఇచ్చారన్న ఆరోపణలపై కూడా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైనా అసెంబ్లీలో చర్చించి వారికి మేలు జరిగేలా చర్యలు తీసుకుందామని అన్నారు. **స్పోర్ట్స్ కోటాలో టీడీపీ నేతల బంధువులకు ఉద్యోగాలెక్కడ?** డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో వైఎస్సార్‌సీపీకి చెందిన ముఖ్యమైన వ్యక్తులకు సంబంధించిన వారికి ఉద్యోగాలు వచ్చాయని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు లేదా వారి బంధువులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వచ్చినట్లు నిరూపించాలని సవాల్ చేశారు. డీఎస్సీ ఉద్యోగాలను అమ్ముకున్నారంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని ఆయన కొట్టిపారేశారు. ఆధారాలు లేకుండా పదేపదే ఆరోపణలు చేయడం మానుకుని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై దృష్టి సారించాలని వైఎస్సార్‌సీపీ నేతలకు సూచించారు.

# 'నేతన్న సేవలో' పథకం కింద రూ.25 వేల పెట్టుబడి సాయం..

**సీఎం, డిప్యూటీ సీఎంల చిత్రపటాలకు పాలాభిషేకం**

**కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న నేతన్నలు**



**సిద్దవటం, మన జనప్రగతి, ఆగస్టు 09:-** చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాధవరం చేనేత కార్మికులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం సిద్దవటం మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని యస్.కె.ఆర్. నగర్‌లో ఉన్న చేనేత క్లస్టర్ భవనంలో చేనేత కార్మికులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. 'నేతన్నకు భరోసా'గా 'నేతన్న సేవలో' పథకం ద్వారా అర్హులైన చేనేత కార్మికులకు పెట్టుబడి సాయం కింద రూ.25 వేల చొప్పున ఆర్థిక లబ్ధి చేకూరడంపై కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, పూలవర్షం కురిపిస్తూ పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు చేనేత నాయకులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేత రంగం అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా చేనేత కార్మికులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం వల్ల విద్యుత్ భారం తగ్గి తమకు ఎంతో ఊరట కలిగిందన్నారు. అలాగే 'నేతన్న సేవలో' పథకం ద్వారా అర్హులైన చేనేత కార్మికులను గుర్తించి, ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో రూ.25 వేల పెట్టుబడి సాయం జమ చేయడం అభినందనీయమన్నారు. చేనేత కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేలా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని కార్మికులు తెలిపారు. చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు పెట్టుబడి సాయం అందడం వల్ల ముడిసరుకు కొనుగోలు, మగ్గాల నిర్వహణ, వృత్తి కొనసాగింపునకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని పేర్కొన్నారు. చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టి చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా కార్మికులు, చేనేత నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. కూటమి ప్రభుత్వం చేనేత రంగానికి అందిస్తున్న సహకారానికి మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, చేనేత సహకార సంఘం సొసైటీ చైర్మన్లు, గంజి సుబ్బరాయుడు, జింక శ్రీనివాసులు, , చీరాల సుబ్బరాయుడు, మునగపాటి సుబ్బరాయుడు, తెలుగు యువత పుత్తా సుధీర్ రాయల్, చేనేత కార్మికులు, చంగయ్య, రాము, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం




**మదనపల్లి, మన జనప్రగతి ఆగస్టు 09:-** ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అన్నమయ్య, చిత్తూరు, శ్రీ సత్యసాయి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజన యానాదులు తరలివచ్చారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి గిరిజన యానాదులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో గిరిజనుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ముందుకు సాగారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని గిరిజనుల హక్కుల సాధన కోసం ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.అనంతరం ర్యాలీ తిరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకుంది. అక్కడి సమావేశ భవనంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభను నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు, సంఘం గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వాలు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజనుల సంక్షేమానికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, హక్కులు ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే పరిమితం కాకుండా ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, సహజ వనరులపై వారి హక్కుల పరిరక్షణకు సంబంధించిన అంశాలను గుర్తుచేసే ముఖ్యమైన రోజని వారు పేర్కొన్నారు. గిరిజన సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.గడ్డం శ్రీనివాసులు మాట్లాడుతూ, యానాది గిరిజనుల అభివృద్ధికి విద్య అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి గిరిజన కుటుంబం తమ పిల్లలను చదివించి ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని సూచించారు. గిరిజనులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, విద్యా అవకాశాలు, ఉపాధి అవకాశాలు పూర్తిస్థాయిలో అందేలా సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. యానాది సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని చెప్పారు.గిరిజనుల అభివృద్ధితో పాటు వారి సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గిరిజన సమాజంలో ఐక్యతను పెంపొందించుకుని హక్కుల సాధన కోసం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య, చిత్తూరు, శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన గిరిజన యానాదులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దీంతో మదనపల్లి పట్టణంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. కార్యక్రమంలో సంఘ జిల్లా మహిళా నాయకురాలు నారాయణమ్మ, సంఘ నాయకులు టేకుమంద రెడ్డప్ప, చుక్కలపాటి ఆదినారాయణ, తిరుమల శెట్టి రమణ, సహదేవ, కె. శివరాం, కుప్పం రాజేష్, కోటకొండ మధు, కుప్పం కోటప్ప, జి. వెంకటేశ్వర, భూరగమంద శ్రీనివాసులు, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## విరూపాక్షమ్మ తల్లి బోనాల సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి విందు

**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 09:** చిన్నమండెం మండల పరిధిలోని బోరెడ్డిగారిపల్లె సమీపంలో విరూపాక్షమ్మ తల్లి బోనాల సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ విందు కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విరూపాక్షమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు భోజనంలో ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



మంత్రి విందు కార్యక్రమానికి వచ్చిన ప్రజలందరని పలకరించారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
10- 08 - 2026

## మారుతున్న కాలానికి అనుగుణంగా ఆదివాసీలు అభివృద్ధి చెందాలి.



**ఎమ్మిగనూరు మన జనప్రగతి ఆగస్టు 09:–** మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికంగా అభివృద్ధి చెందిన నేటి కాలంలో ఆదివాసి యువత అభివృద్ధి పథంలో కొనసాగాలని ఎమ్మిగనూరు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రసీదుల్లా మాధవరం ఏ.ఎస్పైలు అన్నారు. ఆదివారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం పరమాన్ దొడ్డి తండా గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో తండాలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో తండావాసులకు చట్టాలు వారి హక్కుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. న్యాయవాదులు మురళీకృష్ణ, కుమార లింగమూర్తి, జగన్మోహన్, మహేశ్వరి, తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 09:–** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## ప్రజలతో కమీషనర్ ముఖాముఖీ




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 09:–** ప్రొద్దుటూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 'ప్రజలతో కమీషనర్ ముఖాముఖీ' కార్యక్రమం సోమవారం (ఆగస్టు 10) యథావిధిగా నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణ ప్రజలు తమ సమస్యలను 9247563385, 9849905863 నంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు.

## నేడు రాయచోటి నియోజకవర్గ స్థాయి ర్యాలీ

**- మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్‌రెడ్డి**



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 09:–** రాయచోటిలో డీఎస్సీ2025 అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ నేడు రాయచోటి నియోజకవర్గం లోని రాయచోటి టౌన్ లో ర్యాలీ నిర్వహించనున్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయనున్నారు.ఎన్నికల హామీ మేరకు ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి అమలు చేయాలని కోరనున్నారు. రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించనున్నారు. మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, రమేష్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నేడు ఉదయం 9 గంటలకు వైసీపీ పార్టీ కార్యాలయం నుంచి బంగ్లా వరకు ర్యాలీ జరగనుందన్నారు.

## స్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురి కాకుండా చూడండి

**• రాజారెడ్డి నగర్ వాసులు నిరసన**




**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 09:–** వేంపల్లె పంచాయతీ పరిధిలోని రాయచోటి బైపాస్ రోడ్డులో ఉన్న వైఎస్ రాజారెడ్డి నగర్ కాలనీకి చెందిన స్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురి కాకుండా చూడాలని రాజారెడ్డి కాలనీ వాసులు వాపోయారు. ఆదివారం కబ్జాకు గురి అవుతున్న స్మశాన వాటిక వద్దకు వైఎస్ రాజారెడ్డి నగర్ కాలనీకి చెందిన ప్రజలు అందరు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కాలనీకి చెందిన రామదాసు, ఓబులేసు, సిద్దయ్య, సుధాకర్, ప్రభాకర్ లు మాట్లాడుతూ గతంలో వైఎస్ రాజారెడ్డి నగర్ ను వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు నిర్మించి కాలనీలో ఉన్న ప్రజల కోసం పాత గండి రోడ్డులోని సురప్పా సత్రం సమీపంలో సశ్మాన వాటిక కోసం స్థలం కేటాయించడం జరిగిందని తెలిపారు. సశ్మాన వాటిలో కాలనీ వాసులు ఎవరైనా చని పోతే వారందరినీ సత్రం సమీపంలో ఉన్న సశ్మాన వాటిలో గత కొన్ని సంవత్సరాలుగా నుండి శవాలను పూడ్చు తున్నట్లు వాపోయారు. సశ్మాన వాటికని కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు జెసిబితో పనులు చేస్తున్నారని వాపోయారు. సశ్మాన స్థలం కబ్జాకు గురి అయితే తమ కాలనీకి స్మశానం అనేది ఉండదని కాబట్టి అధికారులు స్మశాన వాటిక స్థలం కబ్జాకు గురి కాకుండా చూడాలని కోరారు. వైఎస్ రాజారెడ్డి నగర్ లో దళితులతో పాటు అన్ని వర్గాల వారు నివాసం ఉంటున్నారని తెలిపారు. అందరూ కూలీ నాలీ పనులు చేసుకొని జీవనం సాగించే వారని కాబట్టి రాజారెడ్డి నగర్ కు చెందిన స్మశాన వాటికను ఇతరులు కబ్జా చేయకుండా సహకరించాలని అధికారులను కాలనీ వాసులు వేడుకొంటున్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మెగా నేత్ర చికిత్స శిబిరం







**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 09 :–** స్థానిక హరినాధ వీధి నందు ఉన్న రాయచోటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఆదివారం తిరుపతి అరవింద్ వెంకటేశ్వర ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్స శిబిరం ఏర్పాటు చేయడము జరిగిందని అధ్యక్షులు లయన్ రామాంజనేయరెడ్డి తెలియజేశారు. అనంతరం డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారు రాయచోటి పట్టణం నందు చాలా సేవా కార్యక్రమాలు చేస్తూ లయన్స్ జిల్లాలో మంచి గుర్తింపు పొందిందని అలాగే ఇక్కడ జరిగే నేత్ర చికిత్స శిబిరాన్ని ఉపయోగించుకొని ప్రతి నెల రెండవ వారం అధిక సంఖ్యలో వచ్చి కంటికి ఏ సమస్య లేకుండా చూసుకోవాలని తెలియజేశారు అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పిఎస్ హరినాథ్ రెడ్డి మరియు ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన మిక్కిలినే ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం లో కంటి చూపుతో ఇబ్బంది పడకుండా అందరూ బాగుండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని ప్రజలందరూ ఉపయోగించుకొని ఏ ఇబ్బంది లేకుండా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో 118 మంది కంటి పరీక్షలు చేయడం జరిగింది 25 మంది కి చుక్కలాలు ఉన్నందువలన వారిని ఆపరేషన్ నిమిత్తం తిరుపతి కీ తీసుకొని పోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు లయన్ అశోక్ రెడ్డి లయన్ శివారెడ్డి వి నారాయణరెడ్డి ఎం మురళి రెడ్డి కార్యదర్శి ఇందాద్ మరియు తిరుపతి అరవింద్ హాస్పిటల్ బృందం హరి పాపులర్ షో కంపెనీ సిబ్బందిపాల్గొన్నారు

## అభివృద్ధి, సంక్షేమానికి కూటమి పాలనే నిర్వచనం

**- ఎన్డీఏ పాలనతోనే స్వర్ణాంధ్ర సాకారం: మంత్రి సుభాష్**



**కాకినాడ రూరల్, మన జనప్రగతి ఆగస్టు 09:–** కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు కాకినాడ రూరల్ చీడిగలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకే ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని టీడీపీ నాయకులు తెలిపారు. ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ కూటమి ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు.మంత్రి సుభాష్‌కు స్థానికులు పూలవర్షం, హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చెన్నూర్‌లో కనుల పండుగ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆషాడ మాస ఉత్సవం



**చెన్నూరు, మన జనప్రగతి, ఆగస్టు, 09:–** చెన్నూరు పెన్నా నది సమీపంలో పరమట వీధిలో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారికి ఆషాడ మాస చీరెసారె ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు, ఉదయం 9 గంటలకు చెన్నూరు సరస్వతి నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం దగ్గరకు పెద్ద ఎత్తున మహిళలు పసుపు కుంకుమ పూలు పండ్లు గాజులు టెంకాయ అమ్మవారికి సిరా జాకెట్ తీసుకోవచ్చారు, అక్కడ నుంచి అమ్మవారి గంపలలో ఉంచినచీరసారె పూజా సామాగ్రిని అమ్మవారి గొడుగులతో మంగళ వాయిద్యాలతో బాణాసంచి పేలుస్తూ ఊరేగింపుగా బయలుదేరారు, చెన్నూరు కొత్త రోడ్డు స్టేట్ బ్యాంకు రామాలయం వీధి నాగలకట్ట వీధి రామలింగ చౌడేశ్వరి ఆలయం వరకు ఊరేగింపు కొనసాగింది, ఆలయం వద్ద ఉదయం అమ్మవారికి అభిషేక ప్రత్యేక పూజలు అలంకరణ నిర్వహించారు, ఆషాడ మాసం కావడంతో మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు, ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసి భక్తులకు దర్శన సౌకర్యం కల్పించారు, భక్తులకు ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలు అందజేశారు,

## బెదిరింపులతో ఉద్యమాలు ఆపలేరు: కె. శ్రీనివాసులురెడ్డి



**కడప మన జనప్రగతి ఆగస్టు 09:–** కడప నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలోయునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేశాయి. కడప నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డి నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ వైఎస్ఆర్ కడప జిల్లా ఎర్రగుంట్ల మండలంలోని డాక్టర్ ఎం.వి.ఆర్. రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ (ఆర్టీపీపీ) యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల రాజ్యాంగ, కార్మిక హక్కులను కాలరాస్తూ జారీ చేసిన సర్క్యులర్ మెమో నెం. 507/26 ను వెంటనే ఉపసంహరించుకోవాలని సి మరియు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్లు డిమాండ్ చేశారు. ఎపిరాష్ట్ర విద్యుత్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరగనున్న నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ఆర్టీపీపీ యాజమాన్యం కుట్ర పన్నుతోందని ఆయన విమర్శించారు. కార్మికులను పరిశ్రమ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లనివ్వకుండా బంధించడం, సెలవులు నిరాకరించడం, ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరింపులకు గురిచేయడం అత్యంత అప్రజాస్వామికమని మండిపడ్డారు.రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన: భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) ప్రకారం కార్మికులకు ఉన్న ప్రశాంత నిరసన హక్కును కాలరాయడం పూర్తిగా చట్టవిరుద్ధం.బలవంతపు చాకిరీ శిక్షార్హమైన నేరం: కార్మికుల ఇష్టానికి విరుద్ధంగా బలవంతంగా పని చేయించడం వెట్టి చాకిరీ శిక్షార్హమైన నేరం.చట్టపరమైన చర్యలు: ఆర్టీపీపీ యాజమాన్యం ఈ అక్రమ సర్క్యులర్‌ను తక్షణమే వెనక్కి తీసుకోకపోతే కడప జిల్లా లేబర్ కమిషనర్‌కు అధికారికంగా ఫిర్యాదు చేస్తాం.యాజమాన్యం ఎన్ని ఆంక్షలు విధించినా, బెదిరింపులకు దిగినా కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజేషన్ పోరాటంలో భాగంగా ఆగస్టు 10న తలపెట్టిన "చలో విజయవాడ" కార్యక్రమం జరిగి తీరుతుందని శ్రీనివాసులురెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఆదివాసీ సంస్కృతి మన వారసత్వ సంపద దాని పరిరక్షణకు అందరం తోడ్పడాలి.


**- ఎ.పి వడ్డెర మేధావుల ఫోరం కన్వీనర్ కె జీవానందం.**



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 09:–** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీన జరుపుకునే అంతర్జాతీయ ఆదివాసీ ప్రజల దినోత్సవం సందర్భంగా ఆదివాసీల సంస్కృతి, హక్కులు, గౌరవం మరియు అభివృద్ధి గురించి మనమంతా ఆలోచించాల్సిన అవసరం ఉంది.ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు మన వారసత్వ సంపద. అడవులు, కొండలు, ప్రకృతితో మమేకమై జీవించే వారి జీవన విధానం, కళలు, నృత్యాలు, వైద్య పద్ధతులు నేటి సమాజానికి ఒక గొప్ప పాఠం. వారు ప్రకృతిని దేవుడిగా పూజిస్తారు. జల, జంగల్, జమీన్ కోసం శతాబ్దాలుగా వారు చేస్తున్న పోరాటం మానవ హక్కుల పరిరక్షణకు ఒక చిహ్నం.అయితే నేడు ఆదివాసీ సమాజం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది. అభివృద్ధి పేరుతో అడవుల నరికివేత, గనుల తవ్వకాలు, ప్రాజెక్టుల నిర్మాణం కారణంగా వారి జీవనాధారాలు దెబ్బతింటున్నాయి. వారి భాషలు, ఆచారాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల్లో వారు ఇంకా వెనుకబడే ఉన్నారు.ఈ సందర్భంగా నేను ప్రభుత్వాలకు, సమాజానికి విజ్ఞప్తి చేస్తున్నాను:1. హక్కుల పరిరక్షణ: అటవీ హక్కుల చట్టం 2006ను కఠినంగా అమలు చేయాలి. గ్రామ సభలకు పూర్తి అధికారాలు ఇవ్వాలి.2. గౌరవం: ఆదివాసీల సాంప్రదాయాలను, వారి వృత్తులను అవమానించే ధోరణికి స్వస్తి పలకాలి. పాఠ్యాంశాల్లో వారి చరిత్ర, త్యాగాలను చేర్చాలి.3. అభివృద్ధి: విద్య, వైద్యం, తాగునీరు, రహదారుల వంటి ప్రాథమిక సదుపాయాలు ప్రతి గిరిజన గ్రామానికి అందించాలి. వారి చేతివృత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి."జల–జంగల్–జమీన్" అనేది ఆదివాసీలకు కేవలం నినాదం కాదు. అది వారి ఉనికి. వారి సంస్కృతి, ఆత్మగౌరవం. వారి హక్కులు కాపాడటమే మన బాధ్యత.వడ్డెర, గిరిజన, బీసీ సోదరులమైన మనమంతా కలిసి ఆదివాసీ సోదరులకు అండగా నిలబడాలి. వారి అభివృద్ధిలోనే దేశ అభివృద్ధి ఉంది అన్నారు.

## నేతన్న సేవలో నేతల సేవేనా..?

**• పేద నేతన్నలకు అన్యాయం • మగ్గాలు ఉన్న పేదలకు దక్కలేదు • మగ్గాలు లేని టీడీపీ నేతలకు ఎలా వచ్చింది: మాజీ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి**




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 09:–** నేతన్న సేవ పథకం అమలులో అవకతవకలు జరిగాయని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి ఆరోపించారు. ప్రొద్దుటూరు మండలం నరసింహాపురం గ్రామంలో 214 మంది నేత కార్మికులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఒక్క దరఖాస్తుకూ ఆమోదం లభించలేదని ఆయన పేర్కొన్నారు. నేతన్న సేవ పథకానికి సంబంధించి నరసింహాపురం నుంచి దరఖాస్తులు పెట్టుకున్న వారికి ఎందుకు ఆమోదం లభించలేదో, సంబంధిత ఎక్సెల్ షీట్ ఎందుకు కడపకు పంపలేదో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలుసుకోలేరా అని బంగారు మునిరెడ్డి ప్రశ్నించారు.**కమిషన్ కోసం బేరసారాలు జరిగాయంటూ ఆరోపణలు** పథకం కింద లబ్ధి చేకూర్చేందుకు తొలుత రూ.25 వేల వరకు కమిషన్ డిమాండ్ చేసి, చివరకు రూ.4 వేల వద్ద బేరం కుదిరిందని బంగారు మునిరెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంలో వెల్ఫేర్ అధికారి ఎక్సెల్ తయారు చేసి కడపకు పంపేలోపే నేతన్న సేవ పథకం సైట్ మూసివేయబడిందని తెలిపారు. టీడీపీ నాయకుల ప్రమేయం కారణంగానే నరసింహాపురం గ్రామానికి ఒక్క నేతన్న సేవ పథకం కూడా అందలేదని ఆయన ఆరోపించారు. మగ్గాలు ఉన్న పేద నేత కార్మికులకు పథకం వర్తించకపోగా, మగ్గాలు లేని కొందరు టీడీపీ నాయకులకు మాత్రం ప్రయోజనం ఎలా దక్కిందని ప్రశ్నించారు.**మగ్గం లేకున్నా పథకం ఎలా వర్తించింది?**మగ్గం లేకుండా నేత వృత్తి చేయని కొందరు టీడీపీ నాయకులకు పథకం కింద నగదు ఎలా జమ అయిందో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సమాధానం చెప్పాలని బంగారు మునిరెడ్డి డిమాండ్ చేశారు. ముఖ్యంగా అంజి, సోమా బాలయ్య, ఆయన కుమారుడి స్నేహితులకు నేతన్న సేవ పథకం ప్రయోజనం ఎలా లభించిందో స్పష్టం చేయాలని కోరారు.టీడీపీ కార్యకర్తలకు నేతన్న సేవ పథకం అందేలా చూడాలని ఎమ్మెల్యే సంబంధిత వెల్ఫేర్ అధికారికి ఫోన్ చేసినట్లు కూడా బంగారు మునిరెడ్డి ఆరోపించారు. అధికారులపై దండయాత్ర చేయాలని పిలుపునిచ్చే ఎమ్మెల్యేకు, నేతన్న సేవ పథకం విషయంలో జరుగుతున్న ఈ వ్యవహారం అవినీతిగా కనిపించదా అని ఆయన ప్రశ్నించారు.**నిజమైన నేత కార్మికులకు న్యాయం చేయాలి** నేతన్న సేవ పథకం లబ్ధిదారుల ఎంపికపై సమగ్ర విచారణ జరిపించాలని, మగ్గాలు ఉన్న అర్హులైన పేద నేత కార్మికులకు న్యాయం చేయాలని. పథకం కింద లబ్ధి పొందిన వారి వివరాలను బహిర్గతం చేసి, అనర్హులకు ప్రయోజనం కల్పించినట్లయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
10- 08 - 2026

# 43 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

**● ఎస్.ఎన్.వై.ఎస్. సంస్కృత ఉన్నత పాఠశాలలో**

**1982-83 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం**




**ఒంటిమిట్ట, మన జనప్రగతి, ఆగస్టు 09:–** మండలంలోని కొండమాచుపల్లి గ్రామంలోని ఎస్.ఎన్.వై.ఎస్. సంస్కృత ఉన్నత పాఠశాలలో 1982–83 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. సుమారు 43 ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి తమ పాఠశాల నాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పట్లో తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించి, వారి సేవలను గుర్తుచేసుకున్నారు. తమ జీవితానికి పునాది వేసిన పాఠశాల, ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతను వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడినప్పటికీ పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా 2025–26 విద్యా సంవత్సరంలో పాఠశాలలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పూర్వ విద్యార్థులు అభినందించి, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని 1982–83 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామని తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయకు పూర్తిస్థాయిలో మౌళికవసతులు కల్పించి ఉన్నతంగా తీర్చిదిద్దాలి



**కడప మన జనప్రగతి ఆగస్టు 09:–** కేంద్రీయ విద్యాలయ స్కూల్ చిల్డ్రన్ పేరెంట్స్అసోసియేషన్ సర్వసభ్యసమావేశం ఆదివారం ఉదయం కడప ప్రెస్ క్లబ్ లో అంబేద్కర్ గారి అధ్యక్షతన జరిగింది.పేరెంట్స్ అసోసియేషన్ ట్రెజరర్ జితేంద్ర మాట్లాడుతూ కేవీ పరిరక్షణలో పేరెంట్స్ అసోసియేషన్ ముందుండి పనిచేస్తున్నదని,కేంద్రీయ విద్యాలయకు మరో రెండు అదనపు బస్ లు ఏర్పాటుచేయాలని,మున్సిపల్ నీటి సౌకర్యం కల్పించాలని,కేవీ బయట వీధి లైట్లు ఏర్పాటుచేయాలని,విద్యాహక్కు చట్టం క్రింద ఎంపికైన విద్యార్థులకు బుక్స్,యూనిఫామ్,రవాణా ఖర్చు రీయంబర్సుమెంట్ ఇవ్వాలని,కేవీ లో మరింతగా విద్యా ప్రమాణాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.సమావేశానికి అధ్యక్షత వహించిన అంబేద్కర్ మాస్టాడుతూ కేవీ లో మొక్కల పెంపకంలో తల్లిదండ్రులం కూడా భాగస్వామ్యమవుతున్నామని,పిల్లల ఉన్నతమైన భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు మరింతగా సమయం కేటాయించాలని,జాగ్రత్తలు తీసుకోవాలని,కేవీ లో తీసుకోవాల్సిన అభివృద్ధి కార్యక్రమలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామన్నారు.పేరెంట్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి అనిల్ శాంసన్ మాట్లాడుతూ 2014 నుండి కేవీ ని అన్నివిధాలా తీర్చిదిద్దడంలో పేరెంట్స్ అసోసియేషన్ కృషిచేస్తున్నదని,కేవీ మేనేజ్మెంట్ తో ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారం కోసం మాట్లాడుతున్నామని,కేవీ తల్లిదండ్రులు మరింతగా కలిసి రావాలని కోరారు.సమావేశంలో కేవీ బస్ రూట్ కార్యదర్శులు మురళీ మోహన్,వింజమూరి భాస్కర్,అధ్యక్షులు సాయి ప్రసాద్ బాబు,మహిళా కన్వీనర్ జయలక్ష్మి,కమిటీ సభ్యులు రమేష్ బాబు, వస్త్రాల నరసింహులు,అంబూరి మధు,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ పై వైసిపి కుట్రలను యువత తిప్పి కొట్టాలి: టిడిపి నేత శ్రీనివాస రెడ్డి




**కడప మన జనప్రగతి ఆగస్టు 09:–** గొడ్డలి పార్టీ నాయకులు డీఎస్సీ పై చేస్తున్న కుట్ర రాజకీయాలను యువత తిప్పికొట్టాలని టిడిపి నేత, జోనల్ కో–ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ద్వారకా నగర్ లో ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఏడుసార్లు డిఎస్సి నిర్వహించాశారని, డీఎస్సీలో ఉత్తీర్ణులైన వారికి ఇంటర్వ్యూలో అవకతవకలు జరుగుతాయన్న ఉద్దేశంతో ఇంటర్వ్యూ రద్దు చేశారని పేర్కొన్నారు. మెరిట్ మార్కులు వచ్చిన వారికి నేరుగా ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించబడతాయని తెలిపారు. డీఎస్సీ పరీక్షలు ఆన్లైన్లో జరిగింది వైసిపి నాయకులకు తెలియనిదా అని ప్రశ్నించారు. టిడిపి పాలనలోనే 75 శాతం ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అయ్యాయని, వైసిపి నాయకులకు కడుపు మంది, ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారి కడుపు కొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కోవిడ్ సమయంలో ఉపాధ్యాయులను బ్రాందీ షాపుల్లో పనులు చేయించిన ఘనత వైసిపి దేనని చెప్పారు. రాజకీయ నిరుద్యోగులు అయిన వైసిపి కార్యకర్తలతో ఆందోళన చేస్తున్నారని విమర్శించారు. వైసిపి నాయకులు డీఎస్సీ పై నిరసనలు, దీక్షలు చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ప్రతి ఏడు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఎన్ని జాబ్ క్యాలెండర్లు విడుదల చేసింది వైసిపి నాయకులు చెప్పాలని నిలదీశారు. వైసిపి దుష్ప్రచారాలను యువత, ప్రజలు తిప్పి కొట్టి, బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులు కర్నూలు కొండారెడ్డి బురుజు ఎక్కి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారని పేర్కొన్నారు. వారిని రెచ్చగొడితే తాడేపల్లి లో ఉన్న జగన్ ఇంటి పైకి ఎక్కగలరని హెచ్చరించారు.

# గంగమ్మ తల్లి ప్రత్యేక పూజలు



**తొండూరు మన జనప్రగతి ఆగస్టు 09:–** మండల పరిధిలోని తేలూరు తుమ్మలపల్లి గ్రామంలో గంగమ్మ తల్లి కరుణించమ్మ– అంటూ భక్తి నినాదాలతో టి.తుమ్మలపల్లె గ్రామం మారుమోగింది. ఆదివారం గ్రామస్థులు గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు,పిల్లలు,పెద్దలు అందరూ కలిసి ఊరేగింపుగా వెళ్లి అమ్మ మమ్ములను చల్లగా చూడమ్మా అని ప్రజలు అమ్మవారికి చల్లా చల్లారు. వర్షాలు కురిసి ఊరు సుభిక్షంగా ఉండాలని,పంటలు పచ్చగా పండాలని,గ్రామంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని మహిళలు పెద్ద ఎత్తున పూజలు చేసి అమ్మవారిని వేడుకున్నారు.అనంతరం గ్రామస్థులందరూ కలిసి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.గ్రామమంతా అమ్మవారి భక్తిభావంతో సాగి జాతరను తలపించిందని ప్రజలు ఆనంద పార్వస్యంతో పొంగిపోయారు

# ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరుకు విస్తృత కార్యాచరణ

**- పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించనున్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి**



**పొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 09:–** ప్రొద్దుటూరు పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పురపాలక సంఘం ఆధ్వర్యంలో విస్తృత కార్యాచరణ చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 10 సోమవారం సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరుకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు, ఇతర ప్రచార సామగ్రిని ఆవిష్కరించనున్నారు. అనంతరం ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరు కోసం రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై కూటమి నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ముఖ్యంగా ఆగస్టు 15న చేపట్టనున్న 'స్వచ్ఛ సంకల్ప దీక్ష' కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల భాగస్వామ్యం, సహకారంపై చర్చించనున్నారు. ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరు మనందరి సంకల్పం, మనందరి బాధ్యత అనే నినాదంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**● గురువులను సన్మానించిన 2004-05 ఎస్ఎస్సీ బ్యాచ్..**

**● ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం**



**సిద్ధవటం, మన జనప్రగతి, ఆగస్టు 09:** మండలంలోని ఉప్పనపల్లి సరస్వతి ప్రాంగణంలోని ఎస్.పి.బి.వి.డి. సభా హైస్కూల్లో 2004–05 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పాఠశాల నాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చాలాకాలం తర్వాత ఒకరినొకరు కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా 2025–26 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పూర్వ విద్యార్థులు ఘనంగా అభినందించి ప్రోత్సహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, మెడల్స్ అందజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత కష్టపడి ఉన్నత ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం 2004–05 బ్యాచ్కు బోధించిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులతో పాటు ప్రస్తుతం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బందిని పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. తమ విద్యాభ్యాసంలో ఉపాధ్యాయులు అందించిన మార్గదర్శకత్వం, ప్రోత్సాహాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. తమ జీవితానికి పునాది వేసిన విద్యాసంస్థతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ పాఠశాలకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడంతో పాటు విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన ప్రోత్సాహాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని పూర్వ విద్యార్థులు తెలిపారు. పూర్వ విద్యార్థుల సేవాభావం, ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది యు. మాధవి, జె. రంగయ్య, వెంకటలేశ్వరరెడ్డి, భాగ్యలక్ష్మి, జి. రమాదేవి, వి. నాగేంద్ర, పి. ఎల్లారెడ్డి, హెచ్. శ్రీనివాసులు, భరత్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరుణదేవా కరుణ చూపవా..?

**- గంగమ్మకు 108 బిందెలు నీటితో జలాభిషేకం**



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 09:–** వరుణ దేవా కరుణ చూపవా అంటూ వేంపల్లి మహిళలు ముక్తకంఠంతో వేడుకున్నారు. ఇందులో భాగంగా వర్షాలు కురవాలని కోరుతూ ఆదివారం గంగమ్మకు 108 బిందెల నీటితో జలాభిషేకం చేసి కరుణించి తల్లి అంటూ మొక్కుకున్నారు. పట్టణంలోని దేవాంగుల వీధి కి పసుపులేటి బద్రీనాథ్ ఆధ్వర్యంలో ఆ వీధికి చెందిన మహిళలు 108 బిందెల నీరు, బోనాలతో గంగమ్మ గుడి వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మకు బోనం, పులగం తలపైన పెట్టుకుని గంగమ్మ గుడి వద్దకు వెళ్లి 108 నీళ్ల బిందెలు పోసి అనంతరం పసుపు ,కుంకము, పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ గుడి వద్ద ప్రతి ఒక్కరూ టెంకాయలు కొట్టి లోక కళ్యాణం కోసము వరుణ దేవుడు కరుణించి పాడిపంటలతో రైతులు సమృద్ధిగా ఉండాలని , దిగుబడి బాగా రావాలని గంగమ్మను కోరారు .ఈ కార్యక్రమంలో దేవాంగ వీధిలోని నందలూరి శ్రీనివాసులు, బీగాల రామకృష్ణ కోపూరు శివ, నందలూరి శ్రీకాంత్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షం కోసం గ్రామస్తుల ప్రత్యేక పూజలు



**తొండూరు మన జనప్రగతి ఆగస్టు 09:–** మండల పరిధిలోని సంతకోవ్వూరు గ్రామంలో ఆదివారం గ్రామ ప్రజలు అంకాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సరిగా కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో గ్రామస్థులంతా కలిసి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు పచ్చగా పండాలని,రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.మహిళలు బోనాలు తీసుకొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి,భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. గ్రామంలో శాంతి,సుభిక్షం నెలకొనాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల పరిశీలకుడు బండి రామముని రెడ్డి దాసరి గంగరాజు మహిళలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎంసీఏ క్రీడా విజేతలకు బహుమతుల ప్రదానం



**హైదరాబాద్ మన జనప్రగతి ఆగస్టు 09:–** వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన 26వ వార్షిక 'కార్గిల్ విక్టరీ స్పోర్ట్స్ ఫెస్టివల్ –2026' క్రీడా విజేతలకు సిఎస్ఐ వెస్లీ చర్చి ప్రెస్బిటర్ ఇన్చార్జ్ రెవ. డాక్టర్ టి. భాస్కర్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విద్యార్థులకు ఖోఖో, బాస్కెట్బాల్, వాలీబాల్, కబడ్డి, తదితర క్రీడల్లో పోటీలు నిర్వహించారు. విద్యార్థుకు చదువుతో పాటు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపడం ద్వారా ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. విద్యార్థులు చదువుపై ఎంత శ్రద్ధ వహిస్తారో అదే స్థాయిలో క్రీడలపైనా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ పి.జోనథన్ ధర్మరాజు, ఉపాధ్యక్షుడు జిఎం దీన్ దయాల్, బోర్డు సలహాదారు బిజె వినయస్వరూప్, కో ఆర్డినేటర్ బి. ఇమ్మాన్యుయేల్, ప్రధానకార్యదర్శి ప్రిస్ట్ గైస్, భవాని, తదితరులు పాల్గొని విజేతలైన క్రీడాకారులను అభినందించారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి మన జనప్రగతి ఆగస్టు 09:–** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ. సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆగస్ట్ 10 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877–2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలియజేశారు.

# పోలీసులకు పరుగుపెట్టించిన ఎమ్మెల్యే పార్థసారథి.

**- హైడ్రామా నడుమ ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**ఆదోని మన జనప్రగతి ఆగస్టు 09:–** డీఎస్సీ అవకతవకలపై వైసిపి నాయకులు చేసిన ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరిన బిజెపి ఎమ్మెల్యే పార్థసారధి, చర్చకు వెళ్లేందుకు బయలుదేరిన పార్థసారథిని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల కళ్ళు నొప్పి ఎమ్మెల్యే పార్థసారథి రోడ్డుపై పరుగులు తీశారు. ఆయన పట్టుకునేందుకు పోలీసులు ఆయనతోపాటు పరుగులు పట్టారు. డీఎస్సీ అవకత అవకలపై చర్చలకు వెళితే వైసిపి, బిజెపి నాయకుల మధ్య ఘర్షణలు జరుగుతాయని ఉద్దేశంతో పోలీసులు ఎమ్మెల్యే పార్థసారధిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆదివారం కర్నూలు జిల్లా ఆదోనిలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి హైడ్రామాకు తేరలైపోయారు. డీఎస్సీ నియామకాల్లో ఎటువంటి అవకతవకలు జరగలేదని, అవకతవకలు జరిగి ఉంటే బహిరంగ చర్చలకు సిద్ధమా అని వైసిపి నాయకులకు ఎమ్మెల్యే పార్థసారథి సవాల్ విసిరారు. దీనికి వైసిపి నాయకులు సవాళ్లు స్వీకరించి బహిరంగ చర్చలకు సిద్ధమని తెలపడంతో ఐదు గంటలకు వస్తాను అన్న పార్థసారధి కొద్ది దూరం వచ్చి తర్వాత పోలీసులు అడ్డుకోవడంతో కాసేపు రోడ్డుపై హైడ్రామా నడిచింది. కొంత సమయం తర్వాత ఎమ్మెల్యే వెన్ను తిరిగి వెళ్ళిపోయారు. ఎమ్మెల్యే రోడ్డుపై పరుగులు తీసిన సంఘటన ఆచార్యానికి గురిచేసింది.



# డిసిసి కార్యాలయంలో క్విట్ ఇండియా దినోత్సవ వేడుకలు

**- జెండా ఆవిష్కరించిన వైద్యుల అంజన్ కుమార్**

**స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళి..క్విట్ ఇండియా స్ఫూర్తిని నేటి తరానికి అందించాలి**

**1942 భారత్ ఛోడో పిలుపే స్వాతంత్ర్యానికి నాంది : వైద్యుల అంజన్ కుమార్**



**కరీంనగర్ మన జనప్రగతి ఆగస్టు 09 :** నేడు క్విట్ ఇండియా దినోత్సవం ను పురస్కరించుకొని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1942 ఆగస్టు 9న ముంబైలోని క్రాంతి మైదాన్ నుండి మహాత్మా గాంధీ "భారత్ ఛోడో" అనే చారిత్రాత్మక పిలుపునిచ్చారని తెలిపారు. బ్రిటిష్ వారు భారతదేశాన్ని విడిచి వెళ్లాలని ఇచ్చిన ఈ పిలుపు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని అన్నారు. గాంధీజీ నేతృత్వంలో జరిగిన శాంతియుత క్విట్ ఇండియా ఉద్యమ ఫలితంగానే నేడు మన దేశం స్వతంత్రంగా వర్ధిల్లుతుందని గుర్తు చేశారు. ఆనాటి మహా నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని, నాటి ఉద్యమ స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల ని యావత్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు లికోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, మాజీ జిల్లా సేవాదళ్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తో పాటు నాయకులు అహమ్మద్ అలీ, మూల కృష్ణారెడ్డి, వంగల విద్యాసాగర్, చర్ల పద్మ, బొబ్బిలి విక్టర్, అంజయ్య గౌడ్, శ్రీకాంత్, నిహాల్, జువ్వాడి అమరేందర్రావు, అమీర్, కుంభాల రాజ్ కుమార్,వసీం, శిల్ప, మజీద్ అలీ ఖాన్, కలియుముద్దీన్, హాజీ, షబానా మహమ్మద్ అనీఫ్, మంద మహేష్, ఊకంటి రవీందర్ రెడ్డి, ఇమ్రాన్ గని, పెంట శేఖర్, బషీరుద్దీన్, అంజయ్య, రంగ నాయక్,హైమద్, కూన దామోదర్, పాల్గొన్నారు.

# నారాయణపూర్ రిజర్వాయర్ నిధుల విడుదలపై సర్వత్రా హర్షం

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం.**



**గంగాధర మన జనప్రగతి ఆగస్టు 09 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా ఉన్న గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 కోట్లు మంజూరు చేయడం పట్ల చొప్పదండి నియోజకవర్గ వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గార్ల చిత్రపటాలకు నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాలాభిషేకం చేశారు. గతంలో నారాయణపూర్ నిర్వాసితుల పరిహారం కోసం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి చొరవతో రూ. 23.50 కోట్లు మంజూరైన విషయం తెలిసిందే. తాజాగా రిజర్వాయర్ కట్ట మరమ్మతులు, గ్రావిటీ కాలువల పూర్తి, బండ్ పటిష్ఠం వంటి అభివృద్ధి పనుల కోసం మరో రూ. 20 కోట్లు విడుదల చేయడంపై నియోజకవర్గ రైతాంగం తీవ్ర సంతోషం వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పలువురు రైతులు మాట్లాడుతూ.. నారాయణపూర్ రిజర్వాయర్ అనేది కేవలం ఒక్క గ్రామానికి సంబంధించిన సమస్య కాదని స్పష్టం చేశారు. ఈ రిజర్వాయర్ పనులు పూర్తి అయితే చొప్పదండితో పాటు పరిసర ప్రాంతాల్లోని వందలాది గ్రామాలు సస్యశ్యామలం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా నలుగుతున్న ఈ సమస్యకు నిధులు మంజూరు చేయించి శాశ్వత పరిష్కారం చూపుతున్నందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. చొప్పదండి నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, ప్రతి ఎకరాకూ సాగునీరు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే గారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిధుల విడుదలతో ప్రాజెక్టు పనులు వేగవంతమై చొప్పదండి, పక్క నియోజకవర్గాల్లోని సుమారు 49,500 ఎకరాలకు నేరుగా సాగునీరు అందుతుందని, భూగర్భ జలాలు పెరిగి మరో లక్ష ఎకరాలకు మేలు జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్, జవ్వాజి హరీష్, గోగూరి నాగభూషన్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్లు కోల రమేష్,సురేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేశ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు ముద్దం నగేష్, కడారి మల్లేశం,జిల్లా కాంగ్రెస్ నాయకులు పురుమల్ల మనోహర్,చిలువేరి నారాయణ,రోమాల రమేష్ , సాగి అజయ్ రావు నాయకులు, కార్యకర్తలు,మహిళలు,రైతులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పిలుపు



**కొత్తపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా పతాకావిష్కరణ**

**కొత్తపల్లి మన జనప్రగతి ఆగస్టు 09 :** క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కరీంనగర్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డీసీసీ ప్రధాన కార్యదర్శి పొన్నం సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు క్విట్ ఇండియా ఉద్యమంలో మహాత్మా గాంధీతో పాటు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పార్టీ పోషించిన కీలక పాత్రను గుర్తు చేసుకుంటూ, నేటి తరానికి స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని నాయకులు తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్, అర్బన్ డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గున్నాల రమేష్, కొత్తపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాసి కుమార్, కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ ఎర్ర కనుక రెడ్డి, తుమ్మ ప్రతాప్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి యస్వడా రాజ్ కుమార్, కొత్తపల్లి మైనార్టీ సెల్ అధ్యక్షులు వికార్ అహ్మద్ ఖాన్, కొత్తపల్లి ఎస్టీ సెల్ అధ్యక్షులు కుతాటి శ్రీనివాస్, కొత్తపల్లి బీసీ సెల్ అధ్యక్షులు సంఘం మునీందర్, కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జేరిపోతుల వాసు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాపర్తి రాజు, కావ్వంపల్లి రాజు, గౌనె పవన్, గుండా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి బలోపేతమే కాంగ్రెస్ విజయానికి పునాది

**● రఘునాథగూడెంలో గ్రామ శాఖ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నిక**







**కల్లూరు, మన జనప్రగతి ఆగస్టు 09 :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నాయకత్వమే ప్రధాన ఆధారం అని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరాలంటే గ్రామస్థాయిలో బలమైన నాయకత్వం అవసరమని, ఆ దిశగా గ్రామ శాఖ కమిటీల ఏర్పాటు కీలకమని తెలిపారు. సర్పంచ్ కుక్క సుధారాణి రానా, ఉప సర్పంచ్ కర్నాటి కోటేశ్వరి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికలు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ ఆదేశాల మేరకు నిర్వహించబడినట్లు నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో కల్లూరు మండలంలోని రఘునాథగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండి జమలయ్య, ప్రధాన కార్యదర్శిగా శీలం నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఖమ్మంపాటి రాము ఎన్నికయ్యారు. అలాగే బీసీ సెల్ అధ్యక్షుడిగా రావుల సీతయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా జానపాటి రవి, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎస్కె మదర్ సాహెబ్,రైతు కాంగ్రెస్ అధ్యక్షుడిగా రావుల నరసింహారావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా శీలం సుధాకర్ రెడ్డి, కార్మిక విభాగం అధ్యక్షుడిగా కర్ణాటక వెంకటరెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షుడిగా పోతురాజు నాగేశ్వరరావు, బూత్ కమిటీ అధ్యక్షుడిగా పానుగంటి లక్ష్మయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడిగా శీలం వీరారెడ్డి లను ఎన్నుకున్నారు. ఎన్నికైన అన్ని అధ్యక్షులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుక్క రానా, సాంబయ్య, సూర్యనారాయణ,కర్నాటి రామకృష్ణారెడ్డి, శీలం రామకృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, జానపాటి వెంకటేశ్వర్లు, కుడుమల కొండారెడ్డి,కుక్క లాలు, శ్రీను, దుర్గాప్రసాద్, పర్సా వెంకటి, బట్టు బాలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందని అత్త హత్య...!

**● మహిళను హత్య చేసి.. మృతదేహాన్ని తగులబెట్టినట్లు ఆరోపణ**

**● ఇద్దరు నిందితుల అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు**




**సత్తుపల్లి, మన జనప్రగతి ఆగస్టు 09 :** అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందన్న కారణంతో ఓ మహిళను హత్య చేసి, మృతదేహాన్ని తగులబెట్టిన ఘటన సత్తుపల్లి మండలంలో కలకలం రేపింది. ఈ కేసులో తుంబూరు గ్రామానికి చెందిన వెదుళ్ల తిరుపతిరావు (55), పగుట్ల సునీత (35)లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వైరా ఏసీపీ, కల్లూరు ఇన్‌చార్జి సారంగపాణి ఆధ్వర్యంలో నిందితులను మీడియా సమావేశంలో ప్రవేశపెట్టారు. సత్తుపల్లి సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసుల వివరాల ప్రకారం.. తిరుపతిరావుకు రెండు వివాహాలు కాగా, తుంబూరులో రెండో భార్య మంగమ్మతో కలిసి ఉంటున్నాడు. భర్తను కోల్పోయిన అదే గ్రామానికి చెందిన సునీతతో కొంతకాలంగా తిరుపతిరావుకు అక్రమ సంబంధం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయం మంగమ్మ, ఆమె తల్లి వెంకట నర్సమ్మకు తెలియడంతో కుటుంబంలో తరచూ గొడవలు జరిగేవని పేర్కొన్నారు. జూలై 30న దుద్దేపూడిలో సునీత పనిచేస్తున్న ఇంటి వద్ద మంగమ్మ, వెంకట నర్సమ్మ ఆమెను దూషించి కొట్టినట్లు పోలీసులు తెలిపారు. దీంతో అవమానానికి గురైన సునీత, తిరుపతిరావుతో కలిసి వెంకట నర్సమ్మను హత్య చేయాలని పథకం వేసినట్లు పేర్కొన్నారు.

**అర్ధరాత్రి ఇంట్లోకి వెళ్లి**

ఆగస్టు 2 అర్ధరాత్రి సమయంలో వెంకట నర్సమ్మ ఇంటికి వెళ్లిన ఇద్దరూ.. ఆమె టీవీ చూస్తూ కూర్చున్న సమయంలో చీర కొంగుతో మెడకు బిగించి హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని తిరుపతిరావు ద్విచక్రవాహనంపై తరలించి నారాయణపురం ఆంజనేయస్వామి ఆలయం దాటిన తర్వాత రహదారి పక్కన ఎండిన కట్టెలు, కొబ్బరి మట్టలు, చెత్తలో ఉంచి పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు పేర్కొన్నారు. మరుసటి రోజు మృతదేహం పూర్తిగా కాలిపోకపోవడంతో మళ్లీ చెత్త, కొబ్బరి మట్టలు వేసినట్లు తెలిపారు. ఆగస్టు 3న రాత్రి మిగిలిన శరీర భాగాలను ఆకుపచ్చ రంగు గుడ్డలో చుట్టి కొంతదూరంలోని మరో ప్రాంతానికి తరలించి, అక్కడ కూడా పెట్రోల్ పోసి తగులబెట్టినట్లు పోలీసులు తెలిపారు.

**సాక్ష్యాలు స్వాధీనం**

అనంతరం ఈ ఘటనపై గ్రామానికి చెందిన సర్పంచ్ వీరబాబు, తుంబూరు జీపీఓ ఎక్కిరాల లక్ష్మణ్‌లకు తిరుపతిరావు సమాచారం ఇచ్చినట్లు పోలీసుల వివరాలు. కేసు దర్యాప్తులో భాగంగా నిందితులు ఉపయోగించిన ద్విచక్రవాహనం, రెండు సెల్‌ఫోన్లు, మృతురాలి పగిలిన సెల్‌ఫోన్, రెండు ఖాళీ పెట్రోల్ బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని, మరిన్ని వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# గిరిజనులు తమ చట్టాలు, హక్కులపై.. అవగాహన పెంచుకుని అభివృద్ధి పథంలో నడవాలి




## • ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సభలో డిఆర్వో మల్లికార్జునుడు

**కడప మన జనప్రగతి ఆగస్టు 09 :** –భారత ప్రాచీన సంస్కృతీ, సంప్రదాయాల పరిరక్షణలో.. ఆదివాసీ ప్రజల పాత్ర, కృషి, ఫలితం ఎంతో ఉందన్నారు. ప్రకృతితో మమేకమై మఆనుగడ సాగించే ఆదివాసుల జీవనశైలి నాగరిక ప్రపంచానికి ఆదర్శనీయం అని జిల్లా రెవెన్యూ అధికారి కె. మల్లికార్జునుడుఇఇ పేర్కొన్నారు.ఆదివారం స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి కె. మల్లికార్జునుడు తోపాటు.. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మానంద రెడ్డి, డీఎల్ఎస్ఏ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డిప్యూటీ చీఫ్ ఎం చంద్రకాంతమ్మ, శాంతి హాజరయ్యారు.లిలి ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ... మన ప్రాచీన సంస్కృతీ, సంప్రదాయాల పరిరక్షణలో ఆదివాసీ ప్రజల పాత్ర, కృషి, ఫలితం ఎంతో ఉందన్నారు. తోటి ప్రాణికి హాని తలపెట్టకపోవడం, మంచితనం, ఎదుటివారికి సాయం చేయడం.. వంటి సుగుణాలకు కొంత కాలం అదీవాసీలతో కలిసి జీవిస్తే గానీ అర్థం కాదన్నారు. గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలు, జీవన శైలి.. ప్రకృతితో ముడిపడినవని.. అది వారి జీవన విధానం తప్ప అనాగరికత్వం కాదని గుర్తు చేశారు. వారు ఆచరించే మూఢ నమ్మకాల్లో తప్పులుంటే సరిదిద్దాలే తప్ప వారి సంప్రదాయాన్ని తక్కువ చేయకూడదని, వారి వ్యక్తిత్వాన్ని గౌరవించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి.. ఆదివాసీల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ గారు అణగారిన అన్ని వర్గాల వారు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే భవిష్య వ్యూహంతో.. రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఎస్సి, ఎస్టీ, బీసీలకు ప్రత్యేక చట్టాలు, హక్కులను తీసుకువచ్చి వారి అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోహదపడుతున్నాయన్నారు. ఎస్సి, ఎస్టీ సామాజిక ప్రజల కోసం ప్రత్యేక గ్రీవిన్స్ సెల్ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు.రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో గిరిజన ప్రజలకు అనేక రకాల సంక్షేమ పథకాల లబ్ది చేకూర్చడం జరుగుతోందన్నారు. గిరిజనులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ ద్వారా పర్యవేక్షణ, సహకారం, బాధిత కుటుంబాలకు తక్షణ న్యాయం అందించడం జరుగుతోందన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా గ్రామీణ, అటవీ కుగ్రామాల స్థాయిలో కూడా గిరిజనులకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన అన్ని సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని గిరిజన ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపడుతోందన్నారు. అన్ని హక్కులూ కల్గిన గిరిజన భూములకు ప్రభుత్వం భద్రత కల్పిస్తోందన్నారు. మారుమూల ప్రాంత గిరిజనులకు ఆరోగ్య భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ లను ఏర్పాటు చేస్తోందన్నారు. గిరిజన హక్కులు, చట్టాలు, ప్రభుత్వం వారికి కల్పించే సంక్షేమ పథకాలపై.. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అవగాహన అవగాహన కల్పిస్తోందన్నారు.జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ.. ప్రకృతికి అతి సన్నిహితంగా ప్రకృతి ఒడిలో, ప్రకృతి వనరులను ఆస్వాదిస్తూ పర్యావరణానికి ఏ మాత్రం హాని కలగకుండా.. ఆరోగ్యకరంగా జీవించే తత్వాన్ని ఆదివాసీల నుండి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సింది అవసరం ఉందన్నారు. సంహిత జీవన విధానంలో ఆదివాసీలు ప్రపంచానికే ఆదర్శనీయం అన్నారు. ప్రకృతితో ముడిపడివున్న ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు.. పరిణతి చెందిన మానవజాతి వారసత్వ సంపదగా భవించాలన్నారు. డీఎల్ఎస్ఏ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డిప్యూటీ చీఫ్ ఎం చంద్రకాంతమ్మ, శాంతిలు మాట్లాడుతూ... ప్రపంచం మొత్తం అభివృద్ధి పథంలోకి వచ్చినా.. మానవ జీవన విధానంలో ఎన్నో రకాల అధునాతన సాంకేతిక మార్పులు వచ్చినా.. ఆదివాసీల జీవన శైలి వైవిద్యబరితమైనదన్నారు. ఎస్టీలు అన్ని విధాలుగా తమ హక్కులు, చట్టాల పట్ల అవగాహన పెంచుకుని వారికోసం ప్రభుత్వం అందించే పథకాలను, వనరులను ఉపయోగించుకోవాలన్నారు. గిరిజనుల హక్కులను పరిరక్షించుకునే బాధ్యత వారి చేతుల్లోనే ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు గిరిజన సంక్షేమ సంఘాల నాయకులు.. వారివారి సామాజిక వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, వారి అవసరాలను తీర్చాలని కోరుతూ అధికారులకు విన్నవించారు.ఈ కార్యక్రమానికి ముందుగా.. జిల్లా రెవెన్యూ అధికారి, గౌరవ అతిథులు, గిరిజన నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి.. గిరిజన సంకేమనికి కృషిచేసిన మహనీయుల చిత్ర పటాలను పుష్పాంజలి ఘటించి సభను ప్రారంభించారు. అనంతరం పలువురు విద్యార్థులు ప్రదర్శించిన బంజారా నృత్య ప్రదర్శనలు, పలువురు గిరిజన సంఘాల నాయకులు పాడిన పాటలు.. చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ఎ. మల్లికార్జున, ఎస్సి,ఎస్టీ మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు జె.వి. రమణ, గిరిజన సేవా నాయకులు వేణు గోపాల్ నాయక్, ఎస్టీ ఎంప్లాయిస్ జాతీయ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్యానాది నాయకులు శేఖర్ యానాది, ఎపి సీఆర్పీఎఫ్ నాయకులు అమృ నాయక్, ఏస్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు గంగాధర్, యానాది సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర, ఎపి ఎరుకల డెవెలప్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పూజారి రెడ్డి శేఖర్, ఆర్ఎస్ఎఫ్ గిరిజన సంక్షేమ సంఘ నాయకులు ఓబులేసు, రామమూర్తి నాయక్, కేద్రి నాయక్, పలువురు ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు, ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఎస్టీ విద్యార్థి సంఘాల నాయకులు, ఎస్టీ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**కడప మన జనప్రగతి ఆగస్టు 09:** –మగ్గంపై వస్త్ర నైపుణ్యంతో విశ్వ మానవ మాన సంరక్షణ చేస్తున్న చేనేత కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చౌడం జొల్లు కొండయ్య, జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజులు పేర్కొన్నారు. తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగరశాఖ ఉపాధ్యక్షుడు చౌడం సూరిబాబు రూపొందించిన చేనేత సాంగ్ 2026 నుఆదివారం వైయస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో వారు ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గిట్టుబాటు ధరలు లేక అనేక సమస్యలతో చేనేత కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చేనేత కార్మికుల పిల్లలకు కార్పొరేట్ వైద్యం, కార్పొరేట్ విద్య ఉచితంగా అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. సంక్షోభంలో ఉన్న చేనేత పరిశ్రమకు ప్రాణం పోయాలన్నారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అతిపెద్ద కుటీర, ఖాదీ పరిశ్రమ అయిన చేనేత పరిశ్రమకు అనేక రాయితీలు కల్పించాలన్నారు. చేనేత కార్మికుల కష్టాలు, కన్నీళ్లు, బాధలు, కడగండ్లను తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, డాక్టర్ బండారు శ్రీనివాసులు, ఎద్దుల కొండ్రాయుడు, ప్రభులేటి శివాంజనేయ,డాక్టర్ పట్టెం ప్రత్యూష, చేనేత కార్మిక సంఘం నాయకులు అరిగెల నరసింహులు, కాటా రామదాసు, మద్దకం ధనుంజయ, చౌడం నాగార్జున ,చౌడం వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.ఫోటో రైటప్. చేనేత. సాంగ్. ను ఆవిష్కరి సుతున్న. దృశ్యం. నృత్యం. పదర్శిస్తున్న. బాలిక

# ముమ్మరంగా వాహనాల తనిఖీ

**వీరబల్లి, మన జన ప్రగతి : ఆగస్టు 09:**– మండలంలోని ఒడివీడు గ్రామంలో రాజంపేట రాయచోటి ప్రధాన రహదారి నందు ఆదివారం మండల ఎస్సై సుస్మిత తన సిబ్బంది తో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె రికార్డులు సరిగా లేని వాహనాలకు మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనదారులకు జరిమానాలు విధించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఎస్సై సుస్మిత మాట్లాడుతూ వాహనదారులు వాహనానికి సంబంధించి అన్ని రికార్డులతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని తెలిపారు. వాహనదారులు ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని అలా నడిపిన వారి పై అపరాధ రుసుము వేయడమే కాక చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. వాహనదారులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి పంపరాదని అలా పంపిన వారిపై కూడా చుట్టుపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా వల్లంకొండు వెంకటరమణ

## • ఐకమత్యంతోనే సమాజంలో గౌరవం: టీజీ వెంకటేష్



**బద్వేలు మన జనప్రగతి ఆగస్టు 10:** – కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా వల్లంకొండు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా సీవీ నాగేశ్వరరావు, కోశాధికారిగా పద్ధతి చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్గా వెలిశెట్టి ప్రసాద్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. బద్వేలు సమీపంలోని ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ గౌరవ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య, గౌరవ అధ్యక్షుడు పెనుగొండ సుబ్బారాయుడు, కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు. అతిథులకు క్రేన్ సహాయంతో భారీ గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. వేద పండితుల పూర్ణకుంభ స్వాగతం, కోలాటాలు, భజంత్రీలతో వారిని సభా ప్రాంగణానికి తీసుకెళ్లారు.మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలిగా రాజా వెంకట వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా కుంజేటి అరుణ తదితరులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా కమిటీలోని సుమారు 700 మందికి పైగా సభ్యులకు ప్రమాణ స్వీకార పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఐక్యతతోనే సమాజంలో, రాజకీయ రంగంలో తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యులకు తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకొచ్చే వారికి ప్రభుత్వ సహకారం అందేలా కృషి చేస్తామని తెలిపారు.మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో కడప జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. విజయవాడలో నిర్మిస్తున్న ఆర్యవైశ్య భవనానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు, ప్రతినిధులు, సంఘం నాయకులు హాజరయ్యారు.

# ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి నోటీసులు


PROCEEDINGS OF THE SUB-DIVISIONAL POLICE OFFICER, PULIVENDULA
PRESENT: Sri B. MURALI, SUB-DIVISIONAL POLICE OFFICER, PULIVENDULA SUB DIVISION

C.No. 01/M.P./SDPO-PLD/2026 Dated: 09.08.2026

Sub: Pulivendula Sub-Division – Representation of YSR Congress Party functionaries seeking permission for conducting Rally from Ganghi Circle to R.D.O. Office, Pulivendula on 10.08.2026, along with mike permission for publicity vehicle bearing Reg. No.AP39T 3621 – Permission Not Accorded – Regarding.

Ref: Representation of (1) Sri V.Rama Lakshmana Reddy, President, Yuvajana Vibhagam, (2) Sri P.Jaswanth Reddy, President, Vidyarthi Vibhagam and (3) Sri Dasireddy Gangadhar Reddy, Pulivendula Town President, YSR Congress Party.

ORDER:

The above petitioners submitted a representation seeking permission to conduct Rally from Ganghi Circle to the office of the Revenue Divisional Officer, Pulivendula on 10.08.2026, along with permission to use mike/public address system on a propaganda vehicle bearing Reg. No.AP39T 3621with an expected gathering of about 200 to 250 persons.

On enquiry and verification of records, it is noticed that while the Relay Hunger Strike has already been in progress without valid permission, a case in Cr.No.121/2026 U/s Arms Act has been registered at Pulivendula U/G Police Station on 07.08.2026 indicating that the law-and-order situation in the town is presently sensitive. It is further noticed that certain persons associated with the proposed programme are involved in Bind Over proceedings registered at Thondur Police Station.

Having regard to the above two factors i.e. the fact that an Arms Act case was reported in the town during the period of the ongoing unauthorized deeksha programme, reflecting the sensitivity of the prevailing law-and-order situation, and (ii) Bind Over proceedings against persons connected with the programme, holding of the proposed Bike Rally/Public Meeting/further Relay Hunger Strike is likely to cause a serious threat to public peace and law & order, besides the

**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 09:** – కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి ఆదివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో పులివెందుల పోలీసులు నోటీసులు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం చేసిన డీఎస్సీ అక్రమాలకు నిరసనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు సోమవారం పులివెందులలో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో డీఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ జరగాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని, అలాగే డీఎస్సీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని పులివెందులలో పాత ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన కార్యక్రమం చేపట్టడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అయితే శాంతియుతంగా నిర్వహిస్తున్న ఈ నిరసన ర్యాలీకి పోలీసులు కూటమి ప్రభుత్వ ఆదేశాలతో ఆంక్షలు విధిస్తున్నారు. సోమవారం చేపట్టబోయే నిరసన ర్యాలీకి ఎలాంటి అనుమతులు లేవంటూ కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి ఆదివారం రాత్రి నోటీసులు అందజేశారు. ఆదివారం రాత్రి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఇంటి వద్దకు చేరుకున్న పోలీసులు ఆయన అందుబాటులో లేకపోవడంతో అక్కడ ఉన్న ఎంపీ ప్రతినిధులకు నోటీసులు అందజేశారు.




# మెడికో ప్రియాంక మృతి పట్ల మంత్రి దుర్గేష్ దిగ్భ్రాంతి

## • రూ.20 లక్షల పరిహారం, చికిత్స ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది

**రాజమహేంద్రవరం,మన జనప్రగతి: ఆగస్టు 09, :**– సికింద్రాబాద్లో చికిత్స పొందుతూ రాజమహేంద్రవరానికి చెందిన వైద్య విద్యార్థిని ప్రియాంక మృతి చెందడంపై రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కేసు దర్యాప్తును వేగవంతం చేసి బాధిత కుటుంబానికి త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.ప్రియాంక కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.20 లక్షల పరిహారం అందించడంతో పాటు, ఇప్పటివరకు అయిన పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి ప్రకటించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
ఈ.కొత్తపల్లిలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

# అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన గ్రామస్తులు



**పులివెందుల,మన జన ప్రగతి ఆగస్టు 09 :**– పులివెందుల మండలం ఈ.కొత్తపల్లి గ్రామంలో ఆదివారం బోనాల పండుగ వేడుకలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, గ్రామ పెద్దలు, యువతతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక, పండుగ వాతావరణం నెలకొంది.గ్రామ యువత పండుగ ఏర్పాట్లలో చురుగ్గా పాల్గొని కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించారు. గ్రామ పెద్దలు, ప్రజలు, యూత్ సభ్యుల సమన్వయంతో వేడుకలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా, సంతోషకర వాతావరణంలో జరిగాయి.ఈ సందర్భంగా గ్రామస్తులు ఒకరికొకరు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలు, ఆచారాలను కొనసాగిస్తూ బోనాల పండుగను ఘనంగా నిర్వహించడంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఆధునిక సాంకేతికను వినియోగించుకుని అభివృద్ధి చెందాలి

### ఆదివాసి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 09:–** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ఆదివాసీలు అభివృద్ధిలోకి రావాలని ప్రపంచ ఆదివాస దినోత్సవం కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్,పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత లు అన్నారు.ఆదివారం ఉదయం సునయన ఆడిటోరియంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ , పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మరియు ఆదివాసీ నాయకులు జ్యోతి ప్రజ్వలన గావించి ఆదివాసి స్వాతంత్ర ఉద్యమ కారులకు , ఆదివాసి నేతలకు పుష్పాలు సమర్పించి నివాళులర్పించారు.ప్రతి సంవత్సరం ఆగస్టు 09 న ప్రపంచ ఆదివాసి దినం జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి నిర్ణయం చేసినది అని ఆ మేరకు ప్రపంచంలో 93 దేశాలు ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుకుంటూ ఉన్నాయని , ఈ రోజు ఉత్సవం మనం ఇక్కడ సునయన ఆడిటోరియం లో జరుపుకుంటున్నామని జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సభికులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు ఆదివాసీలకు ఓటు హక్కు లేదని , స్వాతంత్రం వచ్చిన తర్వాత ఆదివాసులకు సమాన హక్కులు కల్పించబడ్డాయని , అస్పృశ్యత నివారణ చట్టం తీసుకుని వచ్చి హక్కులు కల్పించబడ్డాయని , ఓటు హక్కు కల్పించి వారికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి వారి అభివృద్ధికి కృషి జరిగిందని తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రిందట సమాజంలో ఆదివాసీలు చదువులో వెనుకబడి 60 శాతం గా ఉండేవారని ఇప్పుడు దాదాపు 95 శాతానికి చేరుకున్నారని తెలిపారు. అటవీ హక్కు చట్టం కల్పించి అక్కడ వారికి సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. గత 50 సంవత్సరాలు నుండి ఆదివాసీల అభివృద్ధి జరుగుతూ ఉన్నదని తెలిపారు. ప్రస్తుతం ఒక విద్యార్థిపై నెలకు పదివేల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రభుత్వం వారిని చదివిస్తూ ఉందని తెలియజేశారు. ఆదివాసి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది అని తెలిపారు.జిల్లాలోని గిరిజన పాఠశాలలలో ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో 80 మంది బాలికలకు గాను 80 మంది ఉత్తీర్ణత సాధించారని , 52 మంది బాలురులలో 51 మంది ఉత్తీర్ణత సాధించారని , మొత్తం 99.24 శాతం గా ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.గత 20 సంవత్సరాల నుండి ఆదివాసీల చదువు విషయంలో గననీయమైన అభివృద్ధి జరిగిందని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణులు కావాలని , ఉద్యోగాలు సంపాదించడానికి , వ్యాపార అభివృద్ధికి ఇంటర్నెట్ ద్వారా చాట్ జిపిటి ,మెటా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మొదలగు వాటి సహాయంతో పోటీ పరీక్షలను , వ్యాపార అభివృద్ధి కి కావలసిన సమాచారాన్ని సేకరించుకొని అభివృద్ధి చెందాలని విద్యార్థులను కోరారు. గతంలో ఆదివాసీ మహిళలు చదువుకునే వారు కాదని ఇప్పుడు అందరూ చదువుకుంటున్నారని తెలిపారు. కావున ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని అన్ని విధాల అభివృద్ధిలోకి వచ్చి మీ కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలోగిరిజన సలహా మండలి సభ్యులు పి.వెంకటపతి, రాష్ట్ర అధ్యక్షుడు లంబాడి హక్కుల పోరాట సమితి కైలాష్ నాయక్ , రాగిరి చంద్రప్ప గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ,ఎరుకుల రాజు, రాష్ట్ర అధ్యక్షుడు , ఎరుకుల హక్కుల పోరాట సమితి యోగేష్ నాయక్ ,జాతీయ లంబాడి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ మహేంద్ర నాయక్ , జాతీయ కార్యదర్శి ఎస్ టి మోర్చ మధు నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై రేపు పత్తికొండలో భారీ ర్యాలీ

**● స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అవినీతి, అక్రమాలపై వైఎస్సార్‌సీపీ నిరసన ● విద్యార్థులు, నిరుద్యోగులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలి: మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ**



**పత్తికొండ మన జనప్రగతి ఆగస్టు 09:–** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అవినీతి, అక్రమాలు, అవకతవకలను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం పత్తికొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ తెలిపారు. డీఎస్సీ నియామక ప్రక్రియలో స్పోర్ట్స్ కోటాకు సంబంధించి జరిగిన అవకతవకలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. **వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ర్యాలీ** ఆగస్టు 10వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు పత్తికొండ పట్టణంలోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ ప్రారంభమై అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగుతుందని శ్రీదేవమ్మ వెల్లడించారు. డీఎస్సీ నియామకాల్లో అర్హత కలిగిన అభ్యర్థులకు న్యాయం జరగాలని, నియామక ప్రక్రియలో చోటుచేసుకున్న అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. **పెద్ద సంఖ్యలో తరలిరావాలి..** డీఎస్సీ నియామకాల్లో పారదర్శకత, నిష్పక్షపాతంగా ఎంపిక ప్రక్రియ ఉండాల్సిన అవసరం ఉందని, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి విద్యార్థులు, నిరుద్యోగులు, యువత, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఖబడ్దార్... జగన్ రెడ్డి

**● 2025 మెగా డీఎస్సీపై అబండాలు వేయడం మానుకో ● టీచర్ల కష్టాన్ని, ఆత్మగౌరవాన్ని తక్కువ చేసి మాట్లాడొద్దు ● కొండారెడ్డి బురుజు ఎక్కిన వాళ్లకు తాడేపల్లి ప్యాలెస్ ఎక్కడం లెక్కే కాదు**

**● దమ్ముంటే అసెంబ్లీకి రా... ● మెగా డీఎస్సీపై రోజంతా చర్చిద్దాం ● నీకు ఎంతసేపైనా మైక్ ఇస్తాం: మంత్రి సవిత సవాల్**



**అమరావతి మన జనప్రగతి ఆగస్టు 09:–** మెగా డీఎస్సీని పారదర్శకంగా, అక్రమాలకు తావు లేకుండా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పకడ్బందీగా నిర్వహించారు. డీఎస్సీలో అక్రమాలు జరిగాయనడం సరికాదు... రేయింబవళ్లు కష్టపడి చదివి టీచర్ ఉద్యోగాలు పొందిన నిరుద్యోగ యువత కష్టాన్ని తక్కువ చేసి చూపొద్దు... ఖబడ్దార్... కర్నూలు కొండారెడ్డి బురుజు ఎక్కిన వారికి నీ తాడేపల్లి ప్యాలెస్ ఎక్కడం ఒక లెక్క కాదు... నీకు దమ్ము, ధైర్యం ఉంటే అసెంబ్లీకి రా... మెగా డీఎస్సీపై రోజంతా చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం...' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సవాల్ విసిరారు. సీఎం చంద్రబాబునాయుడు 14కు పైగా డీఎస్సీలు నిర్వహించి, రెండు లక్షల వరకూ టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశారు. ఏనాడూ అవినీతి, అక్రమాలకు తావులేకుండా డీఎస్సీలు నిర్వహించారన్నారు. అయిదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించన అసమర్థుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక వీడియో ప్రకటన చేశారు. డీఎస్సీ అంటేనే జగన్‌కు మొదటి నుంచి విషం కక్కుతున్నారన్నారు. నోటిఫికేషన్ రాగానే కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవాలని చూశారన్నారు. మంత్రి నారా లోకేశ్ ఆ అడ్డంకులన్నింటినీ అధిగమించి, మెగా డీఎస్సీని అవినీతికి, అక్రమాలకు తావులేకుండా నిర్వహించారన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపుతుంటే, వారందరినీ గొడ్డలి పార్టీ అవమానిస్తోందని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం ఉన్నా, పోయినా టీచర్లను అవమానించడమే పనిగా పెట్టుకోవడం మానుకోవాలని హితవు పలికారు. అయిదేళ్ల పాలనలో ఉపాధ్యాయులను అన్ని విధాలా జగన్ వేధించారని మంత్రి సవిత మండిపడ్డారు. **అసెంబ్లీకి రా చర్చిద్దాం**సీఎం చంద్రబాబునాయుడు 14 డీఎస్సీలు నిర్వహించారని, వాటి ద్వారా రెండు లక్షలకు పైగా టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశారని మంత్రి సవిత గుర్తు చేశారు. ఏ డీఎస్సీలోనూ అక్రమాలకు తావులేకుండా, టీచర్ పోస్టులు భర్తీ చేశారన్నారు. 2025 మెగా డీస్సీపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని జగన్ కు హితవు పలికారు. డీఎస్సీ నిర్వహణపై ఎలాంటి అనుమానాలు ఉన్నా.. దమ్ము, ధైర్యం ఉంటే జగన్ అసెంబ్లీకి చర్చకు రావాలని అన్నారు.. జగన్‌కు ఎంతసేపైనా మైక్ ఇచ్చి గౌరవంగా మాట్లాడిస్తామని, అవసరమైతే ఒక రోజంతా మెగా డీఎస్సీపై అసెంబ్లీ వేదికగా చర్చించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె స్పష్టం చేశారు. నీతి, నిజాయితీ, దమ్ము, ధైర్యం ఉంటే సభకు వచ్చి తేల్చుకోవాలని జగన్‌కు మంత్రి సవిత సవాల్ చేశారు. **తాడేపల్లి ప్యాలెస్ ఎక్కడ లెక్కే కాదు**టీచర్ ఉద్యోగాల కోసం రేయింబవళ్లు కష్టపడిన ఉపాధ్యాయుల కష్టాన్ని తక్కువ చేసి మాట్లాడడం సరికాదని మంత్రి సవిత హితవు పలికారు. వైసీపీ, జగన్ తప్పుడు ఆరోపణలపై రాయలసీమకు చెందిన ఉపాధ్యాయులంతా సమరశంఖం పూరించారన్నారు. ఖబడ్దార్ జగన్ రెడ్డీ... వారిని ఇలాగే అవమానిస్తే తీవ్ర పర్యావసనాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. కర్నూలు కొండారెడ్డి బురుజు ఎక్కిన వాళ్లకు తాడేపల్లి ప్యాలెస్ కు ఎక్కడం ఒక లెక్కే కాదని మంత్రి సవిత హెచ్చరించారు.

# డాక్టర్ అంటే మానవసేవే మాధవసేవ: మంత్రి మహమ్మద్ ఫరూక్





**కడప మన జనప్రగతి ఆగస్టు 09:–**మానవసేవే మాధవసేవా అని ఆంధ్ర ప్రదేశ్ మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి మహమ్మద్ ఫరూక్ ఫాతిమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం ఫాతిమా మెడికల్ కాలేజ్ ఆఫ్ సైన్సెస్ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్స్ వృత్తి అనేది భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం అని తెలిపారు.ఈ వృత్తిని మానవుల సేవ కోసం ఉపయోగించాలని ఆయన తెలిపారు. సమాజంలో ఎవరిని కూడా దేవుడని అనరు ఒక్క డాక్టర్ను తప్ప. ఇలాంటి పవిత్రమైన వృత్తిలో ఉంటున్న మీరందరూ ప్రజలను దయతోను ప్రేమతోనూ జాగ్రత్తగా వైద్యం అందించి వారి ప్రేమను పొందాలని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాధవి రెడ్డి జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్రెడ్డి లు మాట్లాడుతూ డాక్టర్స్ కు ఒక పరీక్ష ఇప్పుడు వస్తున్న ఏ ఐ టెక్నాలజీకి అనుగుణంగా కాకుండా అంతకుమించి జ్ఞానము మీరు సంపాదించుకోవాలని వారు తెలిపారు.మిమ్మల్ని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించారు వాటి అనుగుణంగా మీరు సమాజానికి మేలు చేయాలని ఆయన తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో సేవచేసే వారి యొక్క ప్రేమ అభిమానాలు మీరు చూడకుంటారని దానివలన సమాజ సంక్షేమం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం డాక్టర్స్ గ్రాడ్యుయేషన్ మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ జనాబ్ సిద్ధిక్, సెక్రెటరీ కరెస్పాండెంట్ జనాబ్ జావిద్, ప్రిన్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ సేవలపై పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప,టౌన్ మన జనప్రగతి ఆగస్టు 09:–** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ద్వారా అందుతున్న సేవలపై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా మరింత పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతర అభిప్రాయ సేకరణ చేసి ప్రజల సంతృప్తి స్థాయిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను కోరుతుందన్నారు. పిజిఆర్ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ. ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పిజిఆర్ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చున్నారు. . ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని కలెక్టర్ సూచించారు. క్యూ.ఆర్ కోడ్ ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ https://pgrs.ap.gov.in/Home/QRGrievance Feedback కు చేరుతుందని అన్నారు. అర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# విరుపాక్షమ్మ బోనాల పండుగలు

**- పాల్గొన్న రైల్వే కోడూరు శాసనసభ్యులు మరియు యువ నాయకులు సాయి వికాస్ రెడ్డి లు**



**ఓబులవారిపల్లి మన జనప్రగతి ఆగస్టు 09:–**రైల్వే కోడూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే మరియు ముక్క సాయి వికాస్ రెడ్డిలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపుమేరకు రాయచోటిలో జరుగుతున్న విరుపాక్షమ్మ బోనాల కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు బోనాల పండుగలో పాల్గొని అమ్మవారి కి ఘనంగా పూజలు నిర్వహించారు అనంతరం మంత్రి మండిపల్లి నివాసములు కుటుంబ సభ్యులతో కలిసి ఇందులో పాల్గొన్నారు రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని అందరికీ మంచి జరగాలని ఉద్దేశంతో అమ్మవారికి పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174